ఆంధ్రపత్రిక చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
	రూ. పై.	రూ. పై.
1 నెలకు	9-40	10-00
3 నెలకు	28-20	30-00
6 నెలకు	56-40	60-00
12 నెలకు	112-80	120-00

ఉదయం *

విజయవాడ
మంగళవారం
7—2—1978

THEANDHRAPATRIKA
Regd. H/ VJ No. 4

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO 321426

సంపుటం : 64
సంచిక : 301
పుటలు : 6
వెల : 30 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
	రూ. పై.	రూ. పై.
3 నెలకు	9-75	10-40
6 నెలకు	19-50	20-80
12 నెలకు	39-00	41-60

చిన్నరైతుకు పెక్కు లాభాలు: ఇందిరా కాంగ్రెస్ వాగ్దానం

పార్టీ ఎన్నికల ప్రణాళిక విడుదల: పౌరులందరికి ఆరోగ్య పరీక్ష పథకం అమలుకు హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాలలో చిన్న మధ్య తరగతి రైతాంగాన్ని భారీ ఎత్తున కూడగట్టుకునే ధోరణితో ఇందిరా కాంగ్రెసు తన ఎన్నికల ప్రణాళికను రూపొందించింది.

వారికి అన్ని రకాల సౌకర్యాలు చేస్తామని— ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు అన్ని రకాల సహాయాలు చేస్తామని అందు వాగ్దానం చెయబడింది.

అది త్వరలో పంటల— పశువుల బీమా పథకం ప్రవేశ పెడతామని— భారీ ఎత్తున వ్యవసాయ పరిశ్రమలు నెలకొల్పుతామని, చిన్న మధ్య తరగతులకు ఎక్కువ బ్యాంకు సౌకర్యాలు కల్పిస్తామని—ఎకరాల మెట్ట భూమికి సమానమైన భూమిపై శిస్తు మినహాయిస్తామని అందు ప్రత్యేకం వాగ్దానం చేయబడింది.

జనతా పార్టీ నాయకులు భూస్వాముల ప్రయోజనాలు, సాధారణ రైతుల ప్రయోజనాలు ఒకటేనన్నట్లు వ్యవహరించిన్నా రైతులను కొల్లగొడతారని ఆ ప్రణాళికలో హెచ్చరించడం జరిగింది.

పార్టీ ఎన్నికల ప్రణాళికను నేడు శ్రీమతి మరకతం చంద్రశేఖర్— శ్రీ పి. వి. నరసింహారావు విడుదల చేశారు. ఆంధ్ర, అస్సాం, కర్నాటక— మహారాష్ట్ర మేఘాలయ రాష్ట్రాలన్నిటికి ఒకే సమాన్య ప్రణాళిక అది.

ఇందిరా కాంగ్రెసు కొత్తగా నిర్వడి నప్పుడు జాతీయ సమ్మేళనంలో ఆమోదించ బడిన రాజకీయ ప్రకటన పద్ధతిలోనే ఈ ప్రణాళిక ఎక్కువభాగం ఉంది.

పిల్లలందరికి సంపూర్ణంగా ఆరోగ్య పరీక్షలు జరుగుతాయని అందు వాగ్దానం చేయబడింది. ప్రతి పౌరుడికి పుట్టుక మొదలు మరణించేవరకు ఆరోగ్య సంబంధమైన పరీక్షను ఏర్పాటుచేసే విషయం తమ పార్టీ ఆలోచిస్తున్నదని శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

దేశంలో వెనుకబడ్డ విద్యాలయం అనేది ఉండదనేది ఇందిరా కాంగ్రెసు కొత్త నినాదం అన్నారు శ్రీ నరసింహారావు. విద్యారంగంలో గుణాత్మకమైన అభివృద్ధి ఉంటుందని— తమ పార్టీ అధికారంలోకి వచ్చినచోట్ల సాధన సంపత్తిగల విద్యాలయాలు, ముఖ్యంగా గ్రామాలు— వెనుకబడ్డవారిలో ఆరంభింప బడతాయి అన్నారు శ్రీ నరసింహారావు.

14 పుటలు కల ఆ ఎన్నికల ప్రణాళికలో అధిక భాగం జనతాపార్టీతో కలి సంవత్సరి పాలనపై విమర్శలున్నాయి. జనతా పార్టీ సంపూర్ణంగా విఫలమయింది అని అందు వక్కాణించబడింది.

మైనారిటీలు, హరిజనులు, ఆదివాసులు, బలహీనవర్గాలపై అత్యాచారాలు జరుగుతున్న స్వేర్ణ పర్గాలలో జనతాపార్టీ లాలూచీ అవుతున్నదని అందు ఆరోపించ బడింది.

దేశీయ, వైదేశిక విధానాలలోను, కార్యక్రమాలలోను ప్రభుత్వ వైఫల్యాల అందు జాబితా చేయబడింది. నాటి ఆర్థిక పరిస్థితి దిగజారిపోవడానికి కొంత కారణం ప్రభుత్వ అసమర్థత కాగా, ఎక్కువ కారణం ఆ పార్టీ నిస్తేజ సిద్ధాంత స్వభావం అని అందు విమర్శించబడింది.

—:o:—

ఇందిరా కాంగ్రెసు 'హస్తం'లో అదృష్ట రేఖలేదు: శ్రీ పాయ్

బెంగుళూరు, ఫిబ్రవరి 6: తమ పార్టీ ఇచ్చిన హస్తం గుర్తు అభయ హస్తమని శ్రీమతి గాంధి అంటున్నది గాని— ఆ హస్తంలో అదృష్ట రేఖ మాత్రం "మీ లేదు అని మాజీ మంత్రి శ్రీ టి. ఏ. పాయ్ నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సభలో చమత్కరించారు.

జాతి శ్రేయస్సు దృష్ట్యా ఆ ఎన్నడూ ఈ హస్తం ఉపయోగంలోకి రాదని ఆరి ద్దాం అన్నారాయన.

సంజయ్ గాంధి పర్యటనకు ఏర్పాట్లకై సి. బి. ఐ. ఆదేశం

విమద్‌లాల్ ముందు ముఖ్యమంత్రి వాఙ్మూలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : శ్రీ సంజయ్ గాంధికి రాచమర్యాదలు బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా 1976లో కేంద్ర గూఢ చారిసంస్థ (సి. బి. ఐ.) నుండి రాష్ట్ర పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగానికి లిఖితపూర్వకమైన ఆదేశాలు జారీచేయబడినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి మధ్యాహ్నం విమద్‌లాల్ సంఘం ముందు ఇచ్చిన వాఙ్మూలంలో తెలియజేశారు.

అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అభ్యర్థనపై తాము శ్రీ సంజయ్ గాంధిని హైదరాబాదు ఆహ్వానించవలసివచ్చిందని కూడా శ్రీ వెంగళరావు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విమద్‌లాల్ సంఘం ముందు హాజరవుతున్నారని తెలిసి జూబిలీహాల్ న్యాయవాదులు, ప్రముఖులు ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది. మధ్యాహ్నం 2—15 నిమిషాలకే జూబిలీహాల్ ద్వారాలు మూసి వేయబడినాయి. హాలంతా క్రిక్కిరిసిపోయింది. కొందరు మంత్రులు శాసనసభ్యులు కూడా విచారణా కార్యక్రమాన్ని చూడడానికి కుతూహలంతో వచ్చారు.

వేదికపై వేసిన ప్రత్యేక కుర్చీపై కూర్చుని శ్రీ వెంగళరావు న్యాయవాదులు, కమిషనరు అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చారు. ముందుగా ఒక ప్రకటనను ముఖ్యమంత్రి కమిషన్‌ముందు దాఖలు చేశారు.

సింగరేణి కాలరీస్ సంస్థలో తన ఇష్టా రాజ్యం ఏర్పాటు చేసుకున్నట్లు చేసిన ఆరోపణ నిరాధారమయిందని శ్రీ వెంగళరావు అన్నారు.

శ్రీ వి. ఎస్. రామన్‌ను సింగరేణి సంస్థలో అదనపు మేనేజింగ్ డైరెక్టరుగా నియమించిన పరిస్థితులను గురించి న్యాయవాది అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ శ్రీ విద్యాసాగర్ ఆసంస్థ అధ్యక్షునిగా, మేనేజింగ్ డైరెక్టరుగా పదవీవిరమణ చేసే దశలో శ్రీ రామన్‌ను నియమించినట్లు తెలియజేశారు. శ్రీ విద్యాసాగర్ పదవీవిరమణ చున్నందున ముందు అక్కడి పరిస్థితులు, పనులు అవగాహన చేసుకునేందుకు శ్రీ రామన్‌ను అదనపు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించడానికి కేంద్ర ప్రభుత్వ సర్వీసు నుండి రప్పించామని శ్రీ వెంగళరావు తెలిపారు.

సింగరేణి కంపెనీ ఇచ్చే కంట్రాక్టులతో ముఖ్యమంత్రిగా తమ కెట్టి ప్రమేయం లేదని ఆయన అన్నారు. వెంగళరావుగా కూడా తమ కెట్టి ప్రమేయం లేదని ఆయన తమ సమాధానాన్ని తిరిగి చెప్పినప్పుడు హాలు అంతా నవ్వులతో నిండిపోయింది.

సింగరేణి వ్యవహారాలలో జోక్యం చేసుకోడానికి ప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదని తాను ఎన్నడూ ఆ సంస్థ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదని శ్రీ వెంగళరావు మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

కాంగ్రెస్ పార్టీలోని తన అనుచరులు ఎవరినీ సింగరేణి సంస్థలో ఉద్యోగాలకు నియమించలేదని ఆయన చెప్పారు.

శ్రీ సాంత వెంకటేశం వ్యవసాయ మార్కెటింగ్ సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికలో వచ్చారని అందులో తమ ప్రమేయం లేదని శ్రీ వెంగళరావు అన్నారు.

శ్రీ వెంకటప్పయ్యకు సింగరేణిసంస్థ యాజమాన్యంలోనిసూపర్ బజార్ డైరెక్టర్ పదవి పాలకవర్గ సభ్యత్వం ఇవ్వడం గురించి గాని మహిళా కళాశాల పాలకవర్గంలో నియామకం గురించి గాని తమకు ఏమీ తెలియదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ ఎస్. నరసింహారావు, శ్రీ పి. గోపాలరావు అనువారలు తమకుగాని, తమ భార్యకు గాని బంధువులు కారని ఒక ప్రశ్నకు శ్రీ వెంగళరావు జవాబిచ్చారు.

తన పొలాల్లో మంచినీటి బావుల త్రవ్వకానికి రెండు సందర్భాల్లో సింగరేణి సంస్థవారి యంత్రాలను వినియోగించినట్లు, తమ కుమారుడు తమకు చెప్పారని శ్రీ వెంగళరావు అన్నారు. ఆ ప్రాంతంలో భూగర్భ జలసంపద లేదని, అందువల్ల వ్యవసాయ బావుల కోసం ఆ యంత్రాలను ఉపయోగింపే ప్రశక్తి లేదని ఆయన చెప్పారు.

ఆ ప్రాంతంలో భూగర్భ జలసంపద గురించి తాము పదేళ్ల అన్వేషణ జరిపించామని, అక్కడ భూగర్భ జలసంపద లేదని ఆయన అన్నారు.

జయ్యనగూడెం, పెనుబల్లి గ్రామాలలో గల తమ భూమిలో మంచినీటి బావికోసం మాత్రం సింగరేణి సంస్థవారి యంత్రాలు

(మిగతా 3 వ పేజీలో)

ఎమర్జన్సీని సిఫారసు చేసింది శ్రీ సిద్ధార్థ శంకర్ రే: శ్రీమతి గాంధి ఆరోపణ

బొంబాయి— ఫిబ్రవరి 6 : అప్పటి పరిస్థితిలో చట్టబద్ధము, రాజ్యాంగబద్ధము అయిన చర్య ఎమర్జన్సీ విధింపు ఒక్కటే నని అప్పటి పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర రే తదితరులు తనకు సిఫార్సు చేశారని పూర్వ ప్రధాని శ్రీమతి గాంధి నేడిచట కిక్కిరిసి జరిగిన విలేఖర్ల సమావేశంలో ప్రకటించారు.

పరిస్థితిని అదుపు చేయడానికి తాము అనేక ఇతర మార్గములు అన్వేషిస్తుండగా శ్రీ రే ఎమర్జన్సీ విషయం ప్రస్తావించారని ఆమె ఎమర్జన్సీ విధింపు ఒక్కటే ప్రభుత్వానికి తగిన పని అని లేకపోతే అరాచకం కల్లోలం చెలరేగుతుందని తనకు సలహా ఇవ్వబడిందని ఆమె అన్నది.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీమతి గాంధి ఆశ్చర్యం కల్గించే చకితం చేసే చర్యగా ఎమర్జన్సీ విధింపబడ్డదన్నదామె. సమావేశానికి గంట ఆలస్యంగా వచ్చిన శ్రీమతి గాంధి క్షమార్పణలు చెప్పి కొబ్బరిబోండాం నీళ్లు తాగింది. తాము తమ మిత్రులు కాంగ్రెసులో చీలిక నివారించేందుకు ఎంతో ప్రయత్నించామని అయితే మరి కొందరు ఏమైనా సరే పార్టీని చీల్చి తనను తొలగించివేయాలని నిశ్చయించు కున్నారని ఆమె ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పింది.

జనతా పార్టీపై తన ఆరోపణలను పునరుద్ఘాటిస్తూ ధరలు ఎగుడు దిగుళ్లుగా ఉన్నాయని— హరిజనులపై చెప్పలేనన్ని అత్యాచారాలు జరుగుతున్నాయని— కులతత్వం దినచర్యఅయిపోయిందని— వ్యక్తిస్వాతంత్ర్యం, ధర్మపాలన అనేవిమృగ్యమై పోయినాయని ఆమె అన్నది.

పెద్దనోట్ల చలామణి రద్దు రాజకీయ చర్య అని అయితే ఆర్థికంగా దానివల్లకొంత మంచి జరిగిందని ఆమె అన్నది. బహుళజాతీయ సంస్థలకు భారతలో స్థానం కల్పిస్తున్నందుకు జనతా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించి అది స్వావలంబనకు అడ్డమవుతుందన్నది. రక్షణ ఉత్పత్తి, సర్విసుల రంగం విషయాల్లో కూడా జనతా పార్టీ విధానాలను శ్రీమతి గాంధి విమర్శించారు.

తాము ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజం, అలీన విధానాలకు కోరు తున్నామని, తమ పార్టీతో ఏకీభవం కాగోరే ఏ పార్టీతోను ఈ మౌలిక విషయాలలో రాజీ అనేది ఉండదని ఆమె అన్నది.

— — —:o:— — —

మసానీ నియామకం: ఇమామ్ తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : అల్పసంఖ్యాక వర్గాల కమిషన్ అధ్యక్షుడిగా శ్రీ మీను మసానీని నియమించడం పట్ల జుమామసీదు ఇమామ్ జనతా పార్టీ నాయకులకు తన తీవ్ర నిరసనను తెలిపినట్లు తెలియ వచ్చింది.

ఇమామ్ నేడిక్కడ ఒక విందులో జనతా నాయకులను కలుసుకున్నారు. శ్రీ మసానీ ఎన్నడూ కూడా ముస్లింవర్గాల కొరకు పాటుపడలేదని ఇమామ్ వారికి చెప్పారు. శ్రీ మసానీ నియామకం గురించి అల్పసంఖ్యాకవర్గాల నాయకులను సంప్రదించారా అని ఆయన వారిని అడిగారు. విందుకు జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ శ్రీయుతులు జగజీవన్ రామ్, హెచ్. ఎన్. బహుగుణ, రామ్‌ధన్, రామకృష్ణ హెగ్డే హాజరయినారు.

ఏడాది క్రితం తనకు చేసిన వాగ్దానాలు నెరవేర్చబడనందుకు ఇమామ్ కోపంగా వున్నట్లు చెప్పబడుతోంది.

—:o:—

ప్రముఖ టెన్నిస్ ఆటగాడు ఎం. వి. జి. అప్పారావు మృతి

బొంబాయి, ఫిబ్రవరి 6 : ప్రముఖ టెన్నిస్ ఆటగాడు, శ్రీ ఎం. వి. జి. అప్పారావు స్వల్ప అస్వస్థత అనంతరం నేడిక్కడ జస్లోక్ ఆసుపత్రిలో మృతిచెందారు. టెన్నిస్ ఆట గురించి ఆయన పెక్కు రచనలు చేశారు.

కాశ్మీర్ సమస్య పైనే భారత్, పాక్ మౌలిక విభేదాలు: వాజ్‌పేయితో చర్చల అనంతరం జియా ప్రకటన

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 6 : భారత్, పాకిస్తాన్ల మధ్య మౌలికమైన విభేదాలు ప్రధానంగా ఒకే ఒక సమస్యపైన కాశ్మీర్ సమస్యపైన ఉన్నాయని, ఈ సమస్య సిమ్లా ఒప్పందంలో చేర్చబడిందని పాకిస్తాన్ ప్రధాన సైనిక పాలనాధికారి జనరల్ జియావుల్ హక్ నేడు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం జరగాలని ఆయన చెప్పారు. ఆ సమస్య పరిష్కారానికి అసాధ్యమయినదని తాను అనుకోవడం లేదని ఆయన అన్నారు.

జనరల్ జియా భారత విదేశాంగ మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయితో గంటన్నర సేపు చర్చలు జరిపిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ చర్చలు చాలా అద్భుతంగా, సుహృద్భావ పూర్వకంగా జరిగాయన్నారు.

శ్రీ వాజపేయితో తామూ ఒకరి అభిప్రాయాలను ఒకరు అర్థం చేసుకోవడం చాలా ఆహ్లాదకరంగా జరిగిందని, ఆయన చెప్పారు. సిమ్లా ఒప్పందం దృష్ట్యా కాశ్మీర్ సమస్య గురించి తాము చర్చించామని ఆయన తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాల మార్పిడులు పంటనీటి గురించి కూడా మాట్లాడామన్నారు. అన్ని స్థాయిలలోను ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకోవడం చాలా మంచిదని ఆయన భావించారు.

జనరల్ జియా చేసిన ప్రకటనలను బట్టి, ఇతర సూచనలను బట్టి కాశ్మీర్ సమస్య పరిష్కారం జరిగేలోగా భారత్‌తో సంబంధాలను మెరుగుపరచుకోవాలని పాకిస్తాన్ ఆకాంక్షిస్తున్నట్లు కనిపిస్తోంది.

శ్రీ వాజపేయి జనరల్ జియాను కలుసుకున్నప్పుడు జనరల్ జియాను భారత్ రావలసిందిగా ఆహ్వానిస్తూ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ పంపిన లేఖను అందజేశారు. జనరల్ జియా ఈ ఆహ్వానానికి కృతజ్ఞతలు తెలిపారు.

జనరల్ జియాతోను, శ్రీ ఆగాషాహితోను శ్రీ వాజపేయి జరిపిన చర్చలలో వాణిజ్య వ్యవహారాలు సలాల్ జల విద్యుత్ ప్రాజెక్టు తప్పిపోయిన రక్షణ సిబ్బంది సమస్య ప్రస్తావనకు వచ్చాయి. తప్పిపోయిన రక్షణ సిబ్బందికి సంబంధించిన వివరాలను అందజేస్తే తాము వారి గురించి ఆరా తీయించగలమని జనరల్ జియా చెప్పినట్లు తెలుస్తున్నది.

పోటీ నుండి లష్కరీ విరమణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : సనత్‌నగర్ స్థానంలో జనతా అభ్యర్థిగా నామినేషను దాఖలు చేసిన కార్మిక నాయకుడు శ్రీ సీకల్ సింగ్‌లష్కరీ తాను పోటీనుండి విరమించినట్లు నేడిక్కడ ప్రకటించారు.

జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, శ్రీ జార్జి ఫెర్నాండెజ్, శ్రీ మధులిమయేల విజ్ఞప్తిని అనుసరించి తాను పోటీనుండి విరమించుకున్నట్లు ఆయన తెలియజేశారు.

జనతా మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందంవల్ల సనత్ నగర్ స్థానం మార్క్సిస్టులకు కేటాయింపబడినది. ఈ స్థానం జనతాకు విడిచిపెట్టడానికి చంద్రశేఖర్ ప్రభృతులు చేసిన అభ్యర్థనకు మార్క్సిస్టు పార్టీ అంగీకరించలేదు.

మిత్రులుగా పోటీచేయడానికికూడా వారు అంగీకరించక పోవడంతో తాము పోటీ నుండి విరమించినట్లు శ్రీ లష్కరీ వివరించారు.

శ్రీ మొరార్జీకి శ్రీ బ్రెజ్నేవ్ లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : అంతర్జాతీయ సమస్యలపై పరస్పరం అభిప్రాయాలు తెలియజేసుకునే ప్రయత్నంలో భాగంగా సోవియెట్ అధ్యక్షులు శ్రీ బ్రెజ్నేవ్ ప్రధాని శ్రీ మొరార్జీకి ఒక లేఖ వ్రాసినట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అయితే లేఖలోని వివరాలు తెలియరాలేదు. శ్రీ మొరార్జీ భారత విదేశాంగ మంత్రితో కలిసి మాస్కో సందర్శించిన సమయములో ఇలా పరస్పరం అభిప్రాయాలు వ్యక్తం చేసుకోవాలనే అంగీకారానికి వచ్చినట్లు తెలియవచ్చింది.

—:o:—

సమితిలో వియత్నాం ప్రతినిధిస్వదేశానికిరప్పింపు

హాంకాంగ్, ఫిబ్రవరి 6: ఐక్యరాజ్య సమితిలోని తన ప్రతినిధిని వియత్నాం వెనుకకు పిలిపించింది.

నేటినుంచి జూనియర్ లెక్చరర్ల సమ్మె

హైదరాబాద్— ఫిబ్రవరి 6: వేతనాలను పెంచుతూ సవరించాలన్న తమ కోర్కెకు మద్దతుగా— ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన 3,500 మంది జూనియర్ లెక్చరర్లు రేపటినుండి నిరవధిక సమ్మెను ప్రారంభిస్తున్నారని— రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. హనుమంతరెడ్డి నేడిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ప్రభుత్వేతర కళాశాలల్లో పనిచేస్తున్న దాదాపు 1500 మంది జూనియర్ లెక్చరర్లు కూడా తర్వాత సమ్మెలో చేరవచ్చునని ఆయన చెప్పారు. తమ కోర్కెకు మద్దతుగా ఫిబ్రవరి 5 నుండి కార్యాచరణ సంఘం కన్వీనర్లు ఇద్దరు నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నారని శ్రీ రెడ్డి తెలిపారు.

ప్రస్తుత వేతనపు స్కేలు రూ. 40—రూ. 800 నుంచి రూ. 700—రూ. 1600 కు పెంచాలని— డిగ్రీ కళాశాలలోని జూనియర్ లెక్చరర్లతో వారిని సమానం చెయ్యాలని జూనియర్ లెక్చరర్లు కోరుతున్నారు.

ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిలబెట్టుకోవడంలేదని శ్రీ రెడ్డి ఆరోపించారు.

మహారాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది సమ్మె విరమణ

బొంబాయి, ఫిబ్రవరి 6 :: మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగులు పాక్షిక ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు, ఉపాధ్యాయులు 54 రోజులుగా చేస్తున్నసమ్మెను ఉపసంహరించాలని ఈ ఉద్యోగుల సంఘాల సమన్వయ సంఘం నేటి తెల్లవారు ఝామున ఏకగ్రీవంగా తీర్మానించింది.

సమ్మెను ఏకపక్షంగా విరమిస్తున్నట్లు సమన్వయ సంఘం ఈ తెల్లవారు ఝామున సుమారు 2 గంటలవరకు కొనసాగిన సమావేశానంతరం ప్రకటించింది. ఉద్యోగులు నేటి ఉదయం నుంచి తమ విధులకు హాజరు అవుతారని కూడా సమన్వయ సంఘం తెలిపింది.

అసెంబ్లీ ఎన్నికలలో వివిధ పార్టీల పోటీ తీరుతెన్నులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎనికలలో పోటీచేస్తున్న పార్టీలో ఇందిరాకాంగ్రెసు, కాంగ్రెసు, మార్క్సిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, జనతా పార్టీ ఉన్నాయి. 646 మంది ఇండిపెండెంటు అభ్యర్థులు కూడా ఉన్నారు.

ఎలాంటి ఎన్నికల సర్దుబాటులు లేకుండా ఇందిరా కాంగ్రెసు అన్నిస్థానాలలో పోటీ చేస్తున్నది. జనతాపార్టీ తరఫున265మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కాంగ్రెసు తరఫున 254 స్థానాలకు సర్దుబాటు చేసుకున్న కమ్యూనిస్టుపార్టీకి 30స్థానాలు వదలి పెట్టారు. మిగతా స్థానాలలో ఇండిపెండెంటులను సమర్థిస్తారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో ప్రముఖ కవి శ్రీ కాళోజి నారాయణరావు పోటీ చేస్తున్నారు. ఆరుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్న ఈ నియోజక వర్గంలో శ్రీ నారాయణరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. జనతా, మార్క్సిస్టులు బలపరుస్తున్నారు. పోటీలో ఇందిరా కాంగ్రెసు అభ్యర్థికూడా వున్నారు. మార్క్సిస్టులు జనతా సర్దుబాటు చేసుకొన్నారు.

శాసనసభ జనతా ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఇ. అయ్యపు రెడ్డి కర్నూలు జిల్లా పాణ్యం నియోజక వర్గంనుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ అయిదుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు పోటీచేస్తున్న నియోజకవర్గంలో ఆరుగురు అభ్యర్థులు ఉన్నారు.

కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం నుండి మార్క్సిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్య పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఉభయ కాంగ్రెసు అభ్యర్థులు కూడా ఉన్నారు.

గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంనుండి కాంగ్రెసు మద్దతుతో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ పోటీ చేస్తున్నారు.

ఇందిరా కాంగ్రెసు అధ్యక్షుడు డా. చెన్నారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నారు. వీరితో శ్రీ వందేమాతరం రామచంద్రరావు పోటీ చేస్తున్నారు. మాజీ మంత్రి జనతా పార్టీ నాయకుడు శ్రీ కొండా లక్ష్మణబాపూజీ భోనగిరి నియోజక వర్గంనుండి పోటీచేస్తున్నారు. ఇక్కడ సి.పి.ఐ. మద్దతుగల కాంగ్రెసు అభ్యర్థి నుండి ప్రతిఘటన ఉంది.

హైదరాబాద్ నగరంలోని హిమాయత్ నగరం నియోజక వర్గం నుండి జనతా నాయకురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కే. రాజమల్లు పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి టి. శాంతాబాయ్ ఉన్నారు.

కాకినాడ నియోజకవర్గంలో ఎస్.జి.ఒ. నాయకుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావు, శ్రీ సి.వి.కె.రావుతో పోటీచేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఎనిమిదిమంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జనతా అభ్యర్థిగా శ్రీ కాతా జనార్దనరావు పోటీలో ఉన్నారు.

నిజామాబాద్ జిల్లా బాలకొండ నియోజకవర్గంలో ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి మాజీమంత్రి శ్రీ జి. రాజారామ్ జనతా, కాంగ్రెసు అభ్యర్థులతో ముక్కోణపు పోటీలో ఉన్నారు.

హైదరాబాదు జిల్లా

తాండూరు నియోజకవర్గంనుండి మాజీ మంత్రి శ్రీ మాణిక్‌రావు పోటీచేస్తున్నారు.

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు పోటీచేస్తున్న అవనిగడ్డ నియోజకవర్గంలో జనతా అభ్యర్థి సహా మొత్తం అయిదుగురు అభ్యర్థులు ఉన్నారు.

మాజీమంత్రి శ్రీ జె. చొక్కారావు జనతా పార్టీ అభ్యర్థిగా కరీంనగర్ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్నారు. శ్రీ జె.ఆర్ గోపాలరావు వీరితో ఇండిపెండెంటుగా పోటీచేస్తున్నారు. ఈయనను కాంగ్రెసు, కమ్యూనిస్టులు బలపరుస్తున్నారు.

మాజీ మంత్రులు శ్రీ సి. రంగారెడ్డి, శ్రీ లుకలాపు లక్ష్మణదాసు, శ్రీ సూర్యనారాయణరాజు కూడా జనతా అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు.

ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ

(మిగతా 6 వ పేజీలో)

హరిజనుల పేరిట శ్రీమతి గాంధీ స్వార్థ పూరిత ఉద్యమాన్ని ప్రారంభించే ప్రమాదం

—ప్రజలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

బెంగుళూరు: ఫిబ్రవరి 6: షా కమిషన్‌తో పోరాడడంలో తన వ్యక్తిగత ప్రయోజనాలనునెరవేర్చుకునేందుకు శ్రీమతి గాంధి హరిజనులు ఆదివాసులు పేరిట ఉద్యమం ఆందోళన ప్రారంభించనున్నారని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రజానీకానికి హెచ్చరిక చేశారు.

చారిత్రకమైన లాల్‌బాగ్ గ్లాస్‌హౌస్‌లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రెడ్డి— వ్యక్తిగత నియంతృత్వం నిరంకుశత్వాల విషయంలో కూడా ప్రజా హెచ్చరించారు.

తాము రమషినా నాయకత్వాన్ని కోరిన [illegible] కాంగ్రెసు అధ్యక్షురాలుగా [illegible] కోరిందని శ్రీ రెడ్డి అన్నారు. కాంగ్రెసు పార్టీ విధానాన్ని ప్రజాస్వామికంగా వ్యవహరించకుండా, [illegible] (ఇందిరా గాంధి)కే జై అని పార్టీ వెంటుతో కేకలు వేసుకుంటూ వ్యక్తి రేకాత్మకమైనదిగా వ్యవహరించాలని వాంఛించిందని ఆయన స్పష్టం చేశారు. ఆమె ప్రజాస్వామికంగా ఎంతమాత్రం వ్యవహరించజాలదని, కాంగ్రెసు పార్టీ తన గుప్పిట్లోనే సంస్థగా ఉండాలని కోరిందని కూడా ఆయన చెప్పారు.

శ్రీమతి గాంధి తన ప్రధాన మంత్రిత్వంలో 8 మంది కాంగ్రెసు అధ్యక్షులను మార్చిందని— పార్టీ ప్రజాస్వామికంగానని చేయాలని, అది ఎవరిజేబు సంస్థ కారాదని తాము కోరినందుకే తనను కూడా వైదొలగమన్నదని శ్రీ రెడ్డి స్పష్టం చేశారు.

పార్టీలో అంతరంగిక ప్రజాస్వామ్యం ఉండాలని తాము కోరడంలో పార్టీకి జరిగిన అన్యాయమేమిటి ? అని శ్రీ రెడ్డి ప్రశ్నించారు. పార్టీ [illegible] స్వంత వ్యవహారమా కాదని, అది సమాజం మొత్తానికి చెందిన వ్యవహారమని, ప్రజాస్వామికంగా పని చేయాలని శ్రీ రెడ్డి స్పష్టం చేశారు.

ఆకివీడులో జనతా ప్రచారం

ఆకివీడు, ఫిబ్రవరి 5 : ఉండి నియోజకవర్గం జనతాపార్టీ అభ్యర్థి శ్రీ ఇందుకూరి అచ్యుత రామరాజు విజయాన్ని కోరుతూ నేడు ఆకివీడు గ్రామములో ఎన్నికల శిబిరమును శ్రీ పి. వి. ఎస్. తిమ్మరాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శ్రీ జాపూడి కృష్ణ మందిరాల సెంటరులో శ్రీ తిమ్మరాజు జనతాపార్టీ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంలో మెయిన్‌బజారు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఆకివీడు సర్పంచి శ్రీ వీరవల్లి రాజకిష్టారావు అధ్యక్షత వహించారు. స్థానిక జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ కొల్లి సీతారెడ్డి జనతాపార్టీ అభ్యర్థి శ్రీ ఇందుకూరి అచ్యుతరామరాజును సభకు పరిచయం చేశారు. ఆకివీడు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ పి. వి. ఎస్. తిమ్మరాజు సభను ప్రారంభించగా శ్రీ రామకిష్టారావు, మహమ్మదీయ సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. డి. బషీరొత్తుల్లాషరీఫ్, శ్రీ బొమ్మారెడ్డి కోటిరెడ్డి, శ్రీ సి. హెచ్. లక్ష్మణస్వామి, మార్క్సిస్టుపార్టీ తరపున శ్రీ గుత్తుల సూర్యారావు మొ. వారు జనతాపార్టీ అభ్యర్థికి విజయాలు చేకూర్చవలసిందిగా ప్రసంగించారు.

ఈసమావేశానికి సుమారు 1500 మందిహాజరైనారు. శ్రీ అచ్యుత రామరాజును హరిజనులు వెనుకబడిన తరగతులవారు బలపర్చుచున్నారు. చోలపాలెం గ్రామంలో జనతాపార్టీ ఎన్నికల కార్యాలయంను తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ అధ్యక్షులు శ్రీ గోకరాజు రంగరాజు ప్రారంభోత్సవం చేశారు.

—:o:—

విశాఖ జిల్లాలో 307 కిలోల గంజాయి స్వాధీనం: ఇద్దరి అరెస్టు

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 : పెందుర్తి సమీపంలోని గొరపల్లిలో ఎక్సయిజ అధికార్లు దాడి జరిపి రు. 20 వేల విలువయిన 307 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

సరకును ఒంగోలుకు రవాణా చేస్తుండగా పట్టుకొన్నారు. ఎక్సయిజ సూపరింటెండెంట్ శ్రీ జి. ఎస్. ప్రభాకరరావు ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎక్సయిజ సూపరింటెండెంట్ శ్రీ వి. రామమోహనరావు, ఇన్స్‌పెక్టరు శ్రీ ఎం. జానయ్య ఈ దాడి జరిపారు. (స్వ. వి.)

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ ఆఫీసు, హైదరాబాదు.

శ్రీ చరకు రాజిరెడ్డి పేర్న ది లక్ష్మీ ఇన్సూరెన్సు కంపెనీ లి.చే నెం. 58261604 తో జారీచేయబడివున్న పాలసీ పోయినదని తెలుపడమైనది. ఈరోజు లగాయితు ఒక నెలలోగా మాకు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

సీనియర్ డివిజనల్ మేనేజర్.
ది: 6.2.48. స్థలం: హైదరాబాదు.

ప్రకటన

నా క్లయింటు వటమట వాసు వ్యులు కోలా గాలమ్మగారి సంజాయిషిని పొంది తెలియచేయుట ఏమనగా నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన 29–12–1960 రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 4419/60 చాలా సంవత్సరముల క్రింద పోయినది. నా క్లయింటు సర్వసంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్నారు. నాక్లయింటు షెడ్యూలు ఆస్తిని తాకట్టు పెట్టి అప్పు తీసుకొనుటం, ఎవరికైనను ఆక్షేపణలు యున్న ఈ ప్రకటన చూపిన మూడు రోజులలో ఆక్షేపణలు తెలియపర్చవలసిందిగా యిందుమూలముగా తెలియచేయడమైనది. షెడ్యూలు :
విజయవాడపటమట గ్రామంలో య03నెం. స్థలముఅందులోని పెంకుటింటికిహద్దులు.
తూర్పు : రాజవీధి.
దక్షిణం : శిరీశాన సర్పయ్య యిల్లు
పడమర : షేక్ పాపాసాహెబ్ దాబా
ఉత్తరం రంగావెంకట్రామయ్యగారిడాబాఇల్లు
యు. ఎస్. విశ్వేశ్వరరావు, అడ్వొకేట్
దుర్గాగ్రహారం, విజయవాడ—2

రాజకీయ పార్టీలచే జాతీయ పతాకం వినియోగంపై నిషేధం

— బిల్లు సిద్ధమైనట్లు దేశీయాంగమంత్రి వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 6: జాతీయ త్రివర్ణ పతాకను, ఏదయినా రాజకీయ పార్టీ తన జెండాగా ఉపయోగించడాన్ని నిషేధించే బిల్లును న్యాయ మంత్రిత్వ శాఖ రూపొందించిందని దేశీయాంగమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఈ బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదించే వరకు, దానిపై ఎటువంటి వివరాలను చెప్పదలచుకోలేదని ఆయన అన్నారు.

జాతీయ త్రివర్ణ పతాకాన్ని తమ పార్టీలు వాడుకోవడాన్ని కేంద్రం నిషేధిస్తే అందుకు వ్యతిరేకంగా పోరాటం సాగించగలమని ఉభయ కాంగ్రెస్‌లు ప్రకటించిన విషయాన్ని శ్రీ చరణ్‌సింగ్‌దృష్టికి తేగా, జాతీయ జెండాను పార్టీ జెండాగా వినియోగించరాదన్నది తమ వ్యక్తిగత అభిప్రాయమని ఆ పద్ధతి ప్రజలకు, పోలీసులకు ఎంతో సందిగ్ధ పరిస్థితినికల్పిస్తుందని ఆయన అన్నారు.

జాతీయ జెండాను రాజకీయపార్టీలు వినియోగించుకోవడం, కాంగ్రెసుకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్య కాదని ఖండిస్తూ జాతీయ జెండాను వినియోగించుకునే అన్ని పార్టీలకు వ్యతిరేకమని, శ్రీ చరణ్‌సింగ్ పేర్కొన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయమూ తీసుకోలేదని ఆయన చెప్పారు.

కరుణానిధి, ఆయన సహచరులపై వచ్చిన ఆరోపణలపై సర్కారియా కమిషన్ విచారించి సమర్పించిన నివేదికపై తీసుకోబోయే చర్య గురించి ప్రశ్నించగా, అది రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్య అని శ్రీ చరణ్‌సింగ్ జవాబిచ్చారు. తాము ఈ కమిషన్ ప్రాథమిక నివేదికను చూసామని, తరువాత దానిగురించి వినలేదని, ఢిల్లీ వెళ్ళగానే సర్కారియా కమిషన్ నివేదిక ఫైలును చూడగలమని ఆయన చెప్పారు.

సర్కారియా కమిషన్ నివేదికపై కేంద్ర ప్రభుత్వం ఏదయినా చర్య తీసుకుంటోందని తాము భావించటం లేదని చర్య తీసుకోవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

శ్రీమతి గాంధీపై వచ్చిన ఆరోపణల దర్యాప్తు

మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీపై వచ్చిన రెండు అవినీతిఆరోపణ కేసులపై దర్యాప్తు సాగుతోందని, దర్యాప్తు సమయంలో ఏదయినా ప్రాథమిక నేరారోపణ జరిగితే, ప్రభుత్వం మరి కొంత ముందుకు వెళ్ళి చర్య తీసుకొన గలదని శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

ఈ దర్యాప్తులు అవినీతికి సంబంధించినవని, ఎమర్జెన్సీ అత్యాచారాలను దర్యాప్తు చేస్తున్న షా కమిషన్‌తో వీటికి ఎట్టి సంబంధమూలేదని ఆయన స్పష్టం చేశారు.

షా కమిషన్ ఎదుట సాక్ష్యమివ్వడానికి శ్రీమతి గాంధి నిరాకరించడాన్ని ప్రస్తావించి, కోర్టులు ఆమెపై చర్యలు తీసుకుంటాయని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో వాజపేయి సుహృద్భావ పర్యటన: ఆదిలోనే కాశ్మీర్ ప్రస్తావన

ఇస్లామాబాదు, ఫిబ్రవరి 6: భారత విదేశాంగ మంత్రి శ్రీ ఎ. బి. వాజపేయి పాక్ విదేశ వ్యవహారాల సలహాదారుడు శ్రీ ఆగాషాహి నేడు ఇక్కడ గంట సేపు జరిపిన సమావేశంలో కాశ్మీర్ సమస్యపై కూడా చర్చించారు.

ఈ సమావేశం పాక్ విదేశాంగశాఖ కార్యాలయంలో జరిగింది.

ఆగాషాహి పత్రికల వారితో మాట్లాడుతూ తాము కాశ్మీర్‌పై కూడా చర్చించామని చెప్పారు.

తాము జమ్మూ–కాశ్మీర్ సమస్యపై పరస్పరం అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు.

చర్చల వివరాలు మాత్రం వెల్లడి కాలేదు.

కాశ్మీర్ భారతిలో అంతర్భాగమన్న విషయాన్ని పాక్ నాయకులకు స్పష్టం చేయగలమని శ్రీ ఎ. బి. వాజపేయి ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చే ముందు విలేఖరులతో చెప్పారు.

భారత్, పాక్‌ల మధ్య మామూలు సంబంధాలు నెలకొనడం కాశ్మీర్ సమస్య పరిష్కారం మీద ఆధారపడి వున్నదని పాకిస్తాన్ భావిస్తున్నది.

వాజపేయి– ఆగాషాహిలు సిమ్లా ఒప్పందం అమలు గురించి కూడా చర్చించినట్లు తెలుస్తున్నది.

భారత విదేశాంగమంత్రి శ్రీ ఎ. బి. వాజపేయి నేడు పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వచ్చారు. ఆయన ఇక్కడ మూడు రోజులపాటు వుంటారు.

విమానాశ్రయంలో పాక్ విదేశ వ్యవహారాల సలహాదారు శ్రీ ఆగాషాహి శ్రీ వాజపేయికి స్వాగతం చెప్పారు.

విమానాశ్రయం నుంచి ఇద్దరు నాయకులు కలిసి వెళ్ళి వెంటనే సంభాషణలు ప్రారంభించారు.

వాజపేయి సుహృద్భావ పర్యటన నిమిత్తం వచ్చారని, చర్చలకు అజెండా నిర్ణయం కాలేదని, ఉభయ దేశాలకు ఆసక్తికరమైన విషయాలపై చర్చలు జరుపుతారని పాక్ రేడియో తెలిపింది.

శ్రీవాజపేయి తన మూడు రోజుల కార్యక్రమంలో పాక్ సైనిక ప్రభుత్వాధినేత జనరల్ జియాను, పాక్ అధ్యక్షుడు ఫజల్ ఇలాహి చౌదరిని కలుసుకుంటారు.

గత 12 సంవత్సరాలలో భారత్ నుంచి ఉన్నతాధికారి పాక్ రావడం ఇదే ప్రథమం. 1966 లో శ్రీ స్వరణ్‌సింగ్ పాకిస్తాన్ వచ్చారు.

భారత విదేశాంగమంత్రి వెంట పాకిస్తాన్ వచ్చిన బృందంలో విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్‌మెహతా కూడా వున్నారు.

ఇస్లామాబాద్ వెళ్ళేముందు శ్రీ మెహతా పాలం విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ, పాకిస్తాన్‌తో స్నేహ, సౌహార్ద్ర సంబంధాలు నెలకొల్పుకోడానికి వెడుతున్నామని, ఎలాంటి ప్రతిపాదనలు తీసుకువెళ్లడంలేదని, అయితే ఏ విషయం ప్రస్తావనకు వచ్చినా చర్చించడానికి తాము సిద్ధంగానే వున్నామని చెప్పారు.

పాకిస్తాన్‌వారు కాశ్మీర్ సమస్యను ప్రస్తావిస్తే మీరు ఏమి చెబుతారు అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ మెహతా సమాధానమిస్తూ, కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి అందరికీ తెలిసినదేనని అన్నారు.

తమ పర్యటన ఉభయ దేశాల మధ్య సుహృద్భావం నెలకొనడానికి దోహద పడగలదని భావిస్తున్నానని వాజపేయి విలేఖరులతో చెప్పారు.

ఇరాన్ రాజు చర్చలు

ఇరాన్ రాజు నిన్న ఇక్కడ పాక్ సైనిక ప్రభుత్వాధినేత జనరల్ జియాఉల్‌హక్‌తో చర్చలు జరిపారు. పాక్ అధ్యక్షుడు ఫజల్ ఇలాహి చౌదరిని కూడా ఇరాన్ రాజు కలుసుకున్నారు.

ప్రభుత్వ అతిథిగా సంజయ్‌గాంధికి మర్యాదలు: విమద్‌లాల్ కమిషన్‌కు వెంగళరావు సాక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6 : సంజయ్ గాంధి గుంటూరు వచ్చినప్పుడు తాము స్వాగతం చెప్పలేదని, దీని కొందరు శ్రీమతి ఇందిరాగాంధికి ఫిర్యాదు చేశారని అందువల్ల తాము హైదరాబాద్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విమద్‌లాల్ కమిషనుకు తెలిపారు.

సంజయ్ పర్యటన సందర్భంగా ఉచితంగా బస్సులు నడపవలసిందిగా తాము ఆర్. టి. సి. ని కోరలేదని, విందు ఏర్పాటు చెయ్యమని కాలరీస్‌ను కోరలేదని ఆయన చెప్పారు.

హెలిపాడ్ నిర్మాణానికి తాము ఎవరికీ ఎట్టి ఆదేశాలు యివ్వలేదని, వాస్తవానికి ఢిల్లీ నుంచి ఎయిర్‌లైన్స్ చీఫ్‌మార్షల్ శ్రీ రణధీర్‌సింగ్, మరికొందరు వైమానిక దళ అధికారులు వచ్చి హెలిపాడ్ నిర్మాణంపై తనిఖీ చేశారని ముఖ్యమంత్రి వెల్లడించారు. 1976 డిశంబరు ఒకటవ తేదీన శ్రీ రామన్ ఈ విషయంపై పిలిపించామనె ఆరోపణను కూడా ఆయన తిరస్కరించారు.

అనంతరం మహజరుదారుల తరఫున న్యాయవాది శ్రీ శివరామశాస్త్రి ముఖ్యమంత్రిని క్రాస్ పరీక్ష చేశారు.

సంజయ్‌గాంధిని కోటి మాటగా ఆహ్వానించినా, ప్రభుత్వ అతిథిగానే మర్యాదలు జరిపామని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెసు పార్టీ బహిరంగ సభలను ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు.

సంజయ్‌గాంధి హోదా ఏమిటని మీరు ఆహ్వానించారని ప్రశ్నించగా, ప్రధాని కుమారునిగా, కాంగ్రెసు వాదిగా ఆయనను ఆహ్వానించామని ఆయన అన్నారు.

గౌహతి ఎ. ఐ. సి. సి. నాటికి సంజయ్ గాంధి కాంగ్రెస్ సభ్యుడేనని అక్కడ ఆయనను రాష్ట్రంలో పర్యటన చేయవలసిందిగా కోరామని ముఖ్యమంత్రి అన్నారు.

మరొక కాంగ్రెసువాదికి ఇంతటి స్వాగతం యిచ్చి ఉండేవారా అని అడగ్గా, ఇది ఒక మిలియన్ డాలర్ల ప్రశ్న అని ఇదివరకే చెప్పాను కదా అని ఆయన అన్నారు.

విజయవాడలో నేటి సినిమాలు

అలంకార్	—	నిరీ కృష్ణుడు
అన్నపూర్ణ	—	ఆధదిన్ ఆధిరాత (హిం)
అప్సర	—	ముమగో
,, 12గం.		మేరాజీవన్ (హిం)
దుర్గాకళామందిరం	—	నాయకుడు
జై హింద్	—	ఇంద్రధనుస్సు
,, 11గం		బాగ్దాద్ వీరుడు
కళ్యాణచక్రవర్తి	—	ఎతిసావి
కనకదుర్గ	—	అమ్మాయిల
,, 11.30గం.	—	బంగారుపాప
లక్ష్మీ	—	పట్నవాసం
లీలామహల్	—	లోగన్స్‌రన్ (ఇం)
మారుతి	—	అన్నదమ్ముల అనుబంధం
సరస్వతి	—	మురళీ
మేనక	—	గుండువనిపి
నవరంగ్	—	చైలాబాబు (హిం)
రాధ	—	స్వామి అయ్యప్ప
రాజకుమారి	—	అమరదీపం
రామా	—	దేవతలారా దీవించండి
శాంతి	—	మేలుకొలుపు
,, 12 గం		రైలావుబ్బా (హిం)
శేష్‌మహల్	—	మేరేమోహబూబ్ (హిం)
శివాజీ	—	ఇంటికిదీపం ఇల్లాలే
,, 11 గం.		స్వామి అయ్యప్ప
ఊర్వశి	—	షోలే 70 ఎం ఎం. (హిం)
వెంకటేశ్వర	—	పట్నవాసం
విజయ	—	పెళ్ళినంతడి
వినోద	—	గొంగరాముడు
,, 12 గం.		వేగుచుక్క

పటమట

మరాఠామహల్	—	ఆడవిరాముడు
జ్యోతి	—	హాం కిసీసే కంపహి
మోహన్‌దాస్	—	ఆత్మీయులు
రామకృష్ణ	—	రివాల్వర్ రాణి

గొల్లపూడి

రామచంద్ర	—	రిండుహృదయాలు
		గుణా
గాంగేష్	—	నిప్పులాంటిమనిషి
శివాజీ	—	దెబ్బకుతా దొంగలముఠా

ఆనందమార్గ్ విమర్శకుల వైఖరి: కార్యదర్శి వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 6 : తమ సంస్థ అతి స్వల్ప కాలంలోనే సాధించిన ప్రగతి, ప్రజల ఆదరణను గమనించి, ఆధ్యాత్మిక వాదాన్ని వ్యతిరేకించే రష్యన్ కమ్యూనిస్టులు ఆందోళన చెందుతూ, తమ సంస్థపై దుష్ప్రచారం చేస్తున్నారని తమ సంస్థ పటిష్టంగా వున్న ఆస్ట్రేలియా, లండన్ మున్నగు దేశాల్లో కె జి. బి. సంస్థ హింసా విధ్వంసక కార్యకలాపాలను ప్రారంభించిందని, ఆనంద్ మార్గ్ ప్రచారక సంఘం కేంద్ర కార్యదర్శి ఆచార్య అసీయమానంద అవధూత నేడిక్కడ ఆరోపించారు.

విలేఖరులతో మాట్లాడుతూ, మన దేశంలో కూడా దుర్మార్గపు రాజకీయ ముఠా, వారి హితులయిన సి. పి. ఐ. వారు ఆనంద్‌మార్గ్ సంస్థపై చెడును ప్రచారం చేస్తున్నారని, జనతాప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే నియంతృత్వ పాలనను స్థాపించాలన్నదే వారి ప్రయత్నమని ఆయన విమర్శించారు. జనతా నాయకుల మనస్సులను కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు కొందరు వక్రమార్గాన్ని పట్టిస్తున్నారని, ఆయన ఆరోపించారు. నిజమయిన దుండగులను పట్టుకోవడంలో తమ సంస్థ ప్రభుత్వానికి సహకరిస్తుందని, హింసావాదం తమ మౌలిక సూత్రాలకే విరుద్ధమని చెబుతూ ఆనంద్‌మార్గ్ కూడా ఈ విషయాన్ని ఇటీవల స్పష్టం చేసిన సంగతిని ఆయన గుర్తు చేశారు.

ఆనందమూర్తిజీని వారి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా విడుదల చేయాలని, ఆ కేసుపై పునః విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఏక మానవ సమాజ స్థాపన, జంతు హింసలను అరికట్టడం సాంఘిక భద్రత, అందరికీ ఆహారం, విద్యా సౌకర్యాలు అనాథ పిల్లల పెంపకం, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు సేవ మున్నగు తమ సంస్థ కార్యకలాపాలను ఆయన వివరించారు.

ఆనందమార్గ్ సంస్థ ఆధ్వర్యంలో ఇక్కడ బహిరంగసభ జరిగింది.

సంజయ్ మిత్రునికీ, ఒక ఎం.పీ.కి మధ్య స్పర్ధవలన అర్జుననగర్ కాలనీ నిర్మూలన: షా కమిషన్‌కు వెల్లడి

[illegible]

సంజయ్‌గాంధి పర్యటనకు ఏర్పాట్లకై సి.బి.ఐ. ఆదేశం

(1వ పేజీ తరువాయి)

ఉపయోగించినట్లు శ్రీ వెంగళరావు తెలిపారు. వ్యవసాయావసరానికి ఎంతమాత్రం వాటిని ఉపయోగించ లేదన్నారు.

ఆ బావులు త్రవ్విన చోటుకు, తమ పొలాలకు తాము వెళ్ళి వాడుకొన్నట్లు లేదని శ్రీ వెంగళరావు అన్నారు.

[illegible]

తాను చెప్పిన కొన్ని అత్యంత రహస్య విషయాలు ఇది చాలా పెద్ద ప్రతిష్ఠ సమస్యతో కూడిన [illegible]

సంజయ్ పర్యటన

సంజయ్ గాంధి రాష్ట్రానికి నాలుగు సార్లు వచ్చారని, అందులో రెండు పర్యాయాలు ఆయన తల్లి, అప్పటి ప్రధాని శ్రీమతి గాంధితో కలిసివచ్చారని ఒక ప్రశ్నకు శ్రీ వెంగళరావు జవాబిచ్చారు.

[illegible]


సంజయ్‌గాంధిని ఆంధ్రప్రదేశ్‌కు ఆహ్వానించవలసిందిగా ఆయన తల్లి, అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తనను ఎవరైనా అడిగారని శ్రీ వెంగళరావు చెప్పారు.

(మిగతా 8వ కాలంలో)

సంజయ్‌గాంధికి ధర్మతేజ ధనసహాయం: గుప్తా కమిషన్ ముందు దేవ్ సాక్ష్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: శ్రీ సంజయ్ గాంధి లండన్‌లో రోల్స్‌రాయిస్ కంపెనీలో అప్రెంటిస్‌గా వున్న కాలంలో ఆయనకు శ్రీ జయంతి ధర్మతేజ ధన సహాయం చేశారని, [illegible]

[illegible]



రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని రాజపథ్ మీదుగా వెళ్ళిన రాజస్థాన్ ప్రభుత్వ శకటం జైపూర్ పట్టణం 250వ వార్షికోత్సవాన్ని ప్రదర్శించింది.

ఇందిరాగాంధీ విధానాన్నే అనుసరించే కేంద్ర ప్రభుత్వం

—జనతా పార్టీపై రణదివే నిశిత విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 6: కేంద్రంలోని జనతా ప్రభుత్వం లోగడ శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలోని కాంగ్రెసు ప్రభుత్వం విధానాన్ని అనుసరిస్తున్నదని, మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ బి. టి. రణదివే, నిన్న ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, నిశితంగా విమర్శించారు.

[illegible]

నరసాపురం రెవిన్యూ డివిజన్‌లో 638 పోలింగ్ కేంద్రాలు

నరసాపురం, ఫిబ్రవరి 6: ప. గో. జిల్లా నరసాపురం రెవిన్యూ డివిజనులో గల నరసాపురం, పాలకొల్లు, ఆచంట, భీమవరం, ఉండి శాసనసభ నియోజకవర్గాలలో 5,02,209 మొత్తం ఓట్లు [illegible] ఆర్. డి. ఓ. శ్రీ [illegible] తెలియజేశారు.

నరసాపురం నియోజకవర్గంలో 49,412 పురుషుల ఓట్లు, 53,086 స్త్రీల ఓట్లు ఉన్నాయి. పాలకొల్లు నియోజకవర్గంలో 45,060 పురుషుల ఓట్లు, 47,933 ఓట్లు స్త్రీలు. ఆచంట నియోజకవర్గంలో పురుషుల ఓట్లు 46,650 స్త్రీ ఓట్లు 49,517 ఈ ఎన్నికల్లో వినియోగపడవలసి ఉన్నది.

నరసాపురం నియోజకవర్గంలో 126, పాలకొల్లు నియోజకవర్గంలో 113, ఆచంట నియోజకవర్గములో 118, భీమవరం నియోజకవర్గంలో 146, ఉండి నియోజకవర్గములో 135 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు.

నరసాపురం నియోజకవర్గములో 9, పాలకొల్లు నియోజకవర్గములో 17, ఆచంట నియోజకవర్గములో 14, భీమవరం నియోజకవర్గములో 37, ఉండి నియోజకవర్గములో 24, పోలింగ్ కేంద్రాలు [illegible] ఏర్పాటుచేశారు. (వ్య. వి.)

— o:o —

బస్సు బోల్తా: అద్దరిమృతి

[illegible] ఫిబ్రవరి 6: [illegible] 80 [illegible]

రెడ్డి, చవాన్ జనతాలో చేరేలా ఉన్నారు: శ్రీమతి గాంధి విమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 6: ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా తమతో పోరాడుతున్నదా, లేక జనతా పార్టీతో పోరాడుతున్నదో తెలియజేయగోరుతున్నానని ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ అన్నారు.

[illegible]

శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడకు అర్ధరాత్రి సమయంలో వచ్చారు. ఆ సమయంలో కూడా విమానాశ్రయంలో ఆమెకు ఉత్సాహ పూరితమైన స్వాగతం లభించింది.

బొంబాయి గ్యాస్ కంపెనీలో ప్రేలుడు: నలుగురి మృతి

బొంబాయి, ఫిబ్రవరి 6: [illegible]

[illegible]

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకంపై 22వ తారీకులోగా నిర్ణయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకం విషయంలో ప్రభుత్వం హైకోర్టుల న్యాయమూర్తులు, ప్రధానన్యాయమూర్తి, సలహా కోరిందని కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ శాంతిభూషణ్ నేడు చెప్పారు.

ఫిబ్రవరి 22 లోగా కొత్త ప్రధాన న్యాయమూర్తి నియామకంపై ప్రకటన జరుగగలదని ఆయన అన్నారు. [illegible]

(3వ కాలం తరువాయి)

[illegible] శ్రీ యూనస్ కూడా సంజయ్‌గాంధిని ఆంధ్రప్రదేశ్‌కు ఆహ్వానించవలసిందిగా టెలిఫోనులో తనను కోరారని ఆయన వెల్లడించారు. [illegible] కాంగ్రెసు మహాసభలకు వెళ్ళినపుడు సంజయ్‌గాంధిని ఆహ్వానించానని శ్రీ వెంగళరావు చెప్పారు.

సంజయ్‌గాంధికి ఎలాంటి విధాలుగా అత్యంత ప్రధాన వ్యక్తి (వి ఐ పి) కి ఇచ్చే మర్యాదలు, రక్షణ యివ్వాలని సి బి ఐ వారు, రాష్ట్ర పోలీసు (ఇంటెలిజెన్స్) విభాగానికి లిఖితపూర్వకంగా [illegible] శ్రీ వెంగళరావు వెల్లడించారు. [illegible]

అత్యంత ప్రధాన వ్యక్తులను [illegible] కమిషన్ అడిగిన ప్రశ్నకు, శ్రీ వెంగళరావు జవాబిస్తూ [illegible] (1976) సంజయ్‌గాంధి (వి. ఐ. పి.) ల కంటే ఎక్కువగా చెలామణి అయ్యారని చెప్పారు.

అధికారుల మర్యాదలకు [illegible] సంజయ్‌గాంధి వ్యవహరించడం [illegible] ఆయన చెప్పారు [illegible] శ్రీ వెంగళరావు చెప్పారు.

గంటల పంచాంగం

శ్రీ పింగళనామ సం. పుష్య ట. అమావాశ్య 1978వ సం. ఫిబ్రవరి 7 మంగళవారం వారం: అమావాశ్య: రా 8.24, శ్రవణం ప. 5.48, వర్జ్యం: రా. 9.36 మొదలు 10.53 వరకు.

1978వ సం. ఫిబ్రవరి 8, బుధవారం పాడ్యమి: ప. 5.34, ధనిష్ఠ ప. 3,39 వర్జ్యం: రా. 10·21 మొదలు 11 51 వరకు.

శివలెంక · శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ పింగళనామ సం. పుష్య బ. అమావాశ్య
మంగళవారం

భారత్—ఇరాన్ సంయుక్త ప్రకటన

ఇరాన్ రాజు షా మన దేశంలో నాలుగు రోజులు పర్యటన అనంతరం ఆదివారం నాడు వెలువడిన సంయుక్త ప్రకటనలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. దేశంలోని కొన్ని ముఖ్య ప్రాజక్టులకు ధనరులను సమకూర్చుకునేందుకు వీలుగా, భారతదేశానికి ఋణం ప్రాతిపదికపై క్రూడ్ ఆయిల్‌ను ప్రతి ఏటా అదనంగా సరఫరా చెయ్యడానికి షా సంసిద్ధతను వ్యక్తం చెయ్యగా, ఇందుకు ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ సమ్మతించినట్లు ఈ ప్రకటనలో వెల్లడి అయింది. చమురు ఎగుమతి దేశాలు నిర్ణయించిన ధరకే ఈ క్రూడ్ ఆయిల్‌ను ఇరాన్ అందచేస్తుంది. ఈ క్రూడ్‌ఆయిల్ ఖరీదు మొత్తాన్ని ఒకేసారి గాని, వాయిదా పద్ధతిలో గాని రూపాయలలో భారతదేశంలోనే నిల్వచేస్తారు. మనదేశంలో అవసరం మేరకు ఆ నిధులను ఆమోదించబడిన ప్రాజక్టులకు పెట్టుబడులుగా గాని, ఖర్చుగా గాని వినియోగించుకోవచ్చు. తూర్పు కోస్తాలోని బాక్సైటు నిక్షేపాల వినియోగానికి నెలకొల్పు దలచిన అల్యూమినియం ప్రాజెక్టు, త్రిపురలో కాగితం, గుజరాత్ పరిశ్రమ, రాజస్థాన్ కాలువ రెండవ దశ వంటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ మొత్తాన్ని ఖర్చు చేస్తారు. ఈ ప్రాజక్టులు అమలుజరగడంతో భారత్, ఇరాన్ దేశాల ఆర్థికసంబంధాలు పటిష్ఠం కాగలవనడంలో సందేహం ఉండదు.

అంతర్జాతీయ సమస్యలు, ప్రాంతీయ సమస్యలపై ఉభయదేశాలకు ఒకేవిధమైన అభిప్రాయాలు ఉన్నట్లు ఇరాన్ షా, ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చర్చలలో ధ్రువపడినట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. హిందూమహాసముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా ప్రకటించాలనీ, అగ్ర రాజ్యాల పోటీ ఉండరాదనీ, ఈ ప్రాంతంలోని దేశాలు సహకార కృషి ద్వారా శాంతి సుస్థిరతలు నెలకొల్పుకోవాలనీ నాయకులు ఇరువురు అంగీకరించారు. పెట్రోలియం, రసాయనాల రంగంలో ద్వైపాక్షిక సహకారానికి గల అవకాశాలను పరిశీలించడానికి ఒక ప్రత్యేక సంయుక్త సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని భావించారు. భారత్, ఇరాన్‌ల మధ్య చారిత్రక సంబంధాలపై అధ్యయనం, పరిశోధనలు నిర్వహణకు ఢిల్లీ, టెహరాన్‌లలో రెండు ఆచార్య పీఠాలు నెలకొల్పాలని నిర్ణయించారు. పరస్పరం ప్రయోజనకరంగా ఉండే గ్రామీణ విద్యుదీకరణ, విద్యుదుత్పత్తి, రైల్వేల అభివృద్ధి మొదలయిన అనేక రంగాలలో ఉభయ దేశాలు సహకరించుకునే అవకాశం ఉన్నట్లు తేలింది.

సంయుక్త ప్రకటనబట్టి, ఇరాన్ షా ఆదివారం నాడు పాకిస్తాన్‌కు వెళ్ళేముందు చేసిన వ్యాఖ్యానాలను బట్టి చూస్తే, ఉభయ దేశాలమధ్య సంబంధాలను పటిష్ఠం చేయడంలోను, సన్నిహిత ఆర్థికసహకారానికి ప్రాతిపదికను రూపొందించడంలోనూ షా ప్రయత్నం ఫలప్రదమయిందని చెప్పవచ్చు. ఉభయ దేశాలమధ్య అవగాహనను పెంచి, పరస్పర ప్రయోజనాలు పొందటానికి వీలయిన నిర్ణయాలు తీసుకొనడంలో రెండు దేశాల నాయకులు కృతకృత్యులు కావడం ముదావహం. వివిధ దేశాలతో మైత్రికి భారత దేశం చేస్తున్నకృషికి ఈ సంయుక్త ప్రకటనను మరో తార్కాణంగా పేర్కొనవచ్చు.

నీతి - రాజనీతి :

అవినీతి బీజాలు

[illegible] ఒక గుర్తుకి వస్తుంది. ఒకసారి ఒక [illegible] కాయులు [illegible] ఒక [illegible] పెట్టి [illegible]. [illegible] ఇంటికి వెళ్ళింది. అప్పుడు వాడు బాగా గాభరాపడ్డాడు. వేల ఎంత కింద, అది ఎంతో [illegible]! ఏలాగ? భగవంతుడా నన్ను కాపాడే [illegible]. [illegible] నీ పూజారిని అవుతాను. [illegible] ఖర్జూరం కాయలు [illegible] తీసి [illegible]! అని దేవుడిని ప్రార్థించాడు.

అతను వణకుతూనే దిగటం మొదలు [illegible] కాయ దేవుడా, మనం కాయులు [illegible] అన్నాడు. [illegible] దూరం [illegible] ఒకసారి [illegible]. [illegible] కిందపడతాను? అన్నాడు.

ఎన్నికలు జరిగిన కొత్తలో జనతా పార్టీ [illegible] ఢిల్లీలో మొదటి మీటింగు పెట్టుకోవటం నాకు గుర్తు వస్తోంది. ఆ సమావేశంలో మంత్రుల ఖర్చులు తగ్గించుకోవాలని అన్నారు, చిన్న ఇళ్ళలో ఉండాలని అన్నారు. అప్పుడు ఎన్నికల ప్రచారం అందరి మనస్సులో తాజాగానే ఉంది. ఈ విషయం [illegible]

పెట్టాడు. వగం దూరం దిగి కిందికి చూశాడు. ఇప్పుడు భూమి దగ్గరగానే ఉంది కాని భయంపోలేదు. భగవంతుడా నీ దయవల్ల బతికిపోతే, బతికి బయటపడితే నీకు 80 శాతం ఖర్జూరం కాయులు ఇచ్చుకుంటాను, అని మాత్రం అనుకున్నాడు. ఇంకా దిగగా ఇంకా ధైర్యం వచ్చింది. జతి మీద అప్పుడు చురుకుగా, వేడిగా చర్చలు జరిగాయి. అన్ని రకాల వారూ అన్నారు— జనం తమ స్వంత గవర్నమెంటుని ఏర్పాటు చేసుకున్నారు. ఆడంబరాలు తగ్గించుకొనాలి అని. ఇంకో పార్టీవారెవరో ముందే దీనిని గురించి ప్రకటన ఇవ్వటానికి ముందే అన్నమాట చెల్లించుకొనాలని అన్నారు.

[illegible] ప్రభుత్వాల [illegible] అన్నారు. [illegible] జనతా పార్టీ వారి మంత్రులంతా ఎందరు ఖర్చులు తగ్గించుకున్నారో!

ప్రభుత్వంవారి [illegible] ఇలాగే ఉంది. [illegible] జరిగింది! [illegible] ఇప్పుడు [illegible]. ఎందరెందరో [illegible] చెప్తున్నారు. [illegible] మారదిప్తున్నారు. అంతా అయిపోయిన తరువాత [illegible] [illegible] రావచ్చు అనుకుంటున్నారు. ఇది ఎన్నిక తరువాత, ఎవరు ఎప్పుడికి [illegible]? అని వీరి ధైర్యం. [illegible] [illegible] తప్పదు. షా కమీషన్ ముందు కాంగ్రెసు విజయం [illegible] ఏమిటి? శ్రీ రఘురామయ్య [illegible] తరాల సేవకుడనని అన్నారు. అయిన శ్రీ సంజయ్‌గాంధికి [illegible] అన్నారు. అయనకి జనతాలో ప్రవేశం ఇంత తెలిసి అయితే శ్రీ సంజయ్‌గాంధి పార్టీ చేరడానికి ఆక్షేపణ ఏమి ఉండగలదు?

పరిస్థితులు ఇంతగా చెడిపోవడానికి కారణం ఏమిటి? జనతా నాయకులు [illegible] ఇంత [illegible] ఎలాగ అనుసరించగలుగుతున్నారు? సమాధానం చాలా స్పష్టంగానే తెలుస్తోంది. ఖర్జూరం చెట్టు దిగి వస్తున్న మనిషి మనస్తత్వం ఎలాగ మారిందో జనతా నాయకుల మనస్తత్వమూ అలాగే మారుతోంది. ఖర్చులు తగ్గించుకొనటం కేవలం లేదా [illegible] వ్యవహారం కాదు. అది ఇతర జనతా నాయకుల విగ్రహానికి, నీతికీ ఒక కొలమానం వంటిది. అవినీతి పెరిగేది ఇలాగే. మనుష్యుల స్వభావం ఇంతే అని కొందరి మీద జాలి చూపిస్తారు. ఆ తరువాత సిద్ధాంతాలని అటకెక్కిస్తారు. జనతా నాయకులు జాగ్రత్తగా ఉండాలి. పాత వాగ్దానాలని వదులుకొంటే, వ్యక్తిగత వ్యయాలని పెంచుకొంటే, తప్పు చేసినవారి సావాసం చేస్తే— ఇదంతా చూసి పూరుకొనేవారు సభలో మెత్తదనం ఉన్నా ఫరవాలేదని అనుకోవచ్చు. కాని లోకుల దృష్టిలో ఇది మెత్తదనం కాదు. బలహీనత మాత్రమే!

— రాజేందర్‌పూరీ.

మన సినిమాలు

సినిమా ఉత్తరాలు

(రు.10 బహుమతిపొందిన రచన)

సాధారణంగా మనకు ఉత్తరం వస్తే మనమే చదువుకొంటాము. కాని అదేం విధి [illegible] మన సినిమాల్లో ఉత్తరం వ్రాసిన వ్యక్తి, ఆ ఉత్తరములో వినబడి చెపుతూ ఉంటాడు. ఇది సహజత్వము వికావపుతుంది?

జొన్నవిత్తుల శ్రీనివాసశాస్త్రి, తండ్రి ఆంజనేయశాస్త్రి, దేవరకొండ నాగన్నసత్రం ఇంటినెం. 7/120, గుడివాడ (కృష్ణా)

దినఫలం

7.2.1978 మంగళవారం
శక సం. 1899 మాఘ మాసం 18

★ మేషం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

★ వృషభం: వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. రావలసిన డబ్బు అందుతుంది. విలాస వస్తువులు కొంటారు.

★ మిథునం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు.

★ కర్కాటకం: భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

★ సింహం: మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

★ కన్య: మిత్రుల సహాయం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ తుల: ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ వృశ్చికం: రాజకీయవ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమయిన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుంటుంది.

★ ధనుస్సు: రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది.

★ మకరం: వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ కుంభం: వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.

★ మీనం: రావలసిన డబ్బు అందుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

— మహేష్

◆ సంగ్రహ వార్తలు ◆

గ్రామాభివృద్ధికి సహకారం: రైతులకు కృష్ణా కలెక్టర్ విజ్ఞప్తి

[illegible], ఫిబ్రవరి 6: గ్రామంలోని పెద్ద రైతులతో పాటు చిన్న రైతు కూలీ, సామాన్య రైతులు కూడా ఐకమత్యంతో కృషిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పడితే దేశం [illegible] ప్రతి గ్రామం సందివాడ గ్రామం వలె అభివృద్ధి చెందుతుందని కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. రావు ఇటీవల సందివాడ గ్రామంలో పంచాయితీ భవనానికి ప్రారంభోత్సవంజరుపుతూఅన్నారు.

జిల్లా పంచాయితీ అధికారి శ్రీ పి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

కలెక్టరు శ్రీ సి. ఎస్. రావు తమ ఉపన్యాసంలో ఈ పంచాయితీ ఏర్పడిన గత 31 సంవత్సరాలు పంచాయితీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరుపుతున్నందుకు గ్రామస్థులను అభినందించారు. అధికారులు స్వయంగా గ్రామాలలోకి వెళ్ళి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకోవాలన్నారు. గ్రామములో ఐకమత్యం ఉన్నప్పుడే ప్రభుత్వ పరంగా సహాయం అందించడంలో వెసులుబాటు ఉంటుందని ఉద్ఘాటించారు. రు. 25 వేలు ఖర్చుతో నిర్మించే పంచాయితీ భవనానికి పర్చంచి శ్రీ వేములపల్లి కోదండరామయ్య తమ తల్లి జ్ఞాపకార్థం రు. 10 వేలు విరాళం ఇచ్చారు. ప్రభుత్వం రు. 10వేలు గ్రాంటు ఇచ్చింది.

తొలుత శ్రీ కోదండరామయ్య స్వాగతం చెప్పారు. గ్రామంలోని హరిజన బాలుర వసతి గృహం తరపున భవన నిర్మాణం కోరుతూ కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు.

లెక్చరర్లచే తరగతుల బహిష్కరణ : రావి సుబ్బారావు హర్షం

తెనాలి, ఫిబ్రవరి 6: యు. జి. సి. స్కేలు అమలు జరపాలని కోరుతూ అందుకు సన్నద్ధంగా ఫిబ్రవరి 8న తరగతులను బహిష్కరించాలని కళాశాల అధ్యాపకుల సంఘం తీసుకున్న నిర్ణయం పట్ల ఆంధ్ర ప్రదేశ్ ఎయిడెడ్ కళాశాలల అధ్యక్షులు శ్రీ రావి సుబ్బారావు హర్షం వెలిబుచ్చారు.

ఉపాధ్యాయేతర సిబ్బంది కూడా తమ సానుభూతి తెలుప వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ సమస్యలపై గ్రంథాల ఆవశ్యకత

గుంటూరు, ఫిబ్రవరి 6: ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులకు చెందిన 20 మంది యువకులకు చాకానితో గ్రామీణ పునర్నిర్మాణ సంస్థ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో రెండు వారాల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరం ఫిబ్రవరి ఒకటవ తేదీన ముగిసింది. ఆ సందర్భంలో ప్రొఫెసర్ విండే ప్రసంగిస్తూ, పట్టణాలు విరివిగా గ్రంథాలు వస్తున్నాయని, గ్రామీణ సమస్యలపై కూడా గ్రంథాలు విరివిగా రావాలని సూచించారు. ఆర్చిబిషప్ శ్రీ మార్క్ విండాస్, ఫాదర్ క్లాడెమిక్యారు, డాక్టర్ సుబ్బారావు, ఫాదర్ స్వామి రంగనాథ మొదలైనవారు ప్రసంగించారు.

ఏలూరు జేసీల నూతన కార్యవర్గం

ఏలూరు, ఫిబ్రవరి 6 : ఏలూరు జేసీల సభ్యుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఇక్కడ కొ[illegible] సెంట్రల్ బ్యాంక్ జాన్సీ హాలులో జరిగింది.

ఏలూరు సబ్ జడ్జి శ్రీ వై. [illegible] మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొంటూ జేసీ సభ్యులు ప్రమాణ[illegible]తో, చిత్తశుద్ధితో జేసీ ఆశయాలను అమలు జరుపవలసిందిగా ఉద్బోధించారు.

క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు శ్రీ వేణుగోపాలరావు జేసీల సేవా కార్యక్రమాలను వివరించారు.

శ్రీ జి. వి. ఎస్. భుక్త కార్యదర్శి నివేదిక సమర్పించారు. జేసీస్ నూతన అధ్యక్షులు శ్రీ ఎం. రామమోహనరావు ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ బి. ఎస్. భుక్త, ఎం. సాంబశివరావు, పొలిశెట్టి రామకృష్ణ, కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. నారాయణరావు, సహాయ కార్యదర్శి శ్రీ వినోద్ కుమార్, కోశాధికారి శ్రీ బి. సుభాష్ చంద్ర, ఏ. ఆర్. ఓ. శ్రీ మంత్రి ప్రగడ శ్రీ హరిరావు మరి 7 గురు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

పురప్రముఖులు, సదరు సేవా సంస్థల ప్రతినిధులు నూతన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

తొలుత శ్రీ వినోద్‌కుమార్ జేసీల ప్రార్థన చేయగా, శ్రీ నారాయణరావు వందన సమర్పణ చేశారు.

సభానంతరం శ్రీ .జీవు మిమిక్రిని ప్రేక్షకుల్ని ఆనందపరవశుల్ని చేశారు.

విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ నూతన భవనం

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 : దండుబజారు వద్ద రు. 3.98 లక్షల వ్యయంతో విశాఖపట్నంజిల్లా కేంద్ర గ్రంథాలయానికి భవనాన్ని మంత్రి డా. దేవానందరావు ప్రారంభోత్సవం చేశారు.

ఇంతవరకు జిల్లా గ్రంథాలయం అద్దె భవనంలో ఉంది. 12 జిల్లా గ్రంథాలయాలు స్వంత భవనాలలో ఉన్నాయి. మిగిలినవాటిని జిల్లాలకు స్వంత భవనాలు నిర్మిస్తారు.

రాష్ట్రంలో గల 2365 మంది గ్రంథాలయ సిబ్బందిని రెగ్యులరైజుచేసి, వారికి ప్రావిడెంటుఫండు తదితర సౌకర్యములు సమకూర్చడం జరిగిందని మంత్రి అన్నారు.

గ్రంథాలయాల డైరెక్టరు శ్రీ ఎ. సత్యనారాయణ ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు. విశాఖపట్నంకు మారిన గ్రంథాలయ సదుపాయాలు సమకూర్చవలసిన అవసరం కలదని అన్నారు. విజయనగరం, భీమునిపట్నం, అనకాపల్లిలలో గ్రంథాలయ భవనాలు నిర్మిస్తారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. ఈ జిల్లాలో మరి 40 గ్రంథాలయాలు ప్రారంభించవలసినఅవసరం కలదని చెప్పారు. కొత్త గ్రంథాలయాలు ప్రారంభించడం గల ఆంక్షను ఎత్తివేయాలని శ్రీ ఎం. సాంబమూర్తి కోరారు. శ్రీ మనుకొండ వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

సంస్థ కార్యదర్శి శ్రీ కె. వి. రమణమూర్తి గ్రంథాలయం ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటలకు తెరుస్తారన్నారు. గ్రంథాలయానికి 45 వేల పుస్తకాలు ఉన్నాయి.

సుందరయ్య, వావిలాలలకు పోటీ పెట్టరాదు

అర్యా, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకుడు కామ్రేడ్ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గన్నవరం నుండి పార్టీ అభ్యర్థిగను ప్రముఖ గాంధేయవాది శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సత్తెనపల్లి నుండి ఇండిపెండెంటుగను ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయుచున్నారు. శ్రీ లచ్చన్న, రంగారెడ్డి, వెంగళరావు, చెన్నారెడ్డి వంటి పార్టీ ప్రముఖులకు నాటిపార్టీలు, అధికారములోనికివచ్చినప్పుడు వారు ప్రభుత్వ సభ్యులగుటకు అవకాశమున్నది. కాని శ్రీ సుందరయ్య, శ్రీ గోపాలకృష్ణయ్య గారలు ఎప్పటికీ ప్రతిపక్ష సభ్యులే.

ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానము సవ్యముగ నడుచుటకు, ఆంధ్రప్రదేశ్ విధానసభ భారతిలో మార్గదర్శకముగ, ఆదర్శనీయముగ ఉండుటకు ప్రభుత్వ ప్రతిపక్షములకు సమ దృష్టితో సహేతుకముగా విమర్శించి సభా గౌరవమును ఇనుమడింపజేసి, ప్రభుత్వమును సక్రమ మార్గమున నడుపుటకు శ్రీ సుందరయ్య, శ్రీ వావిలాలవంటిఉద్దండులుఅసెంబ్లీలో ఉండవలసిన అవసరము ఎంతయునా కలదు. పై యిరువురు విధానసభలో సభ్యులుకాకపోతే ప్రజలు ఆరునెలల [illegible] కోట్ల ఆంధ్రుల మన్ననలు పొందగలరనుట నిస్సందేహము.

కావున ముఖ్యపార్టీలయిన జనతాపార్టీ, రెడ్డికాంగ్రెస్, ఇందిరాకాంగ్రెసు పార్టీ దృక్పథము విడనాడి, నిష్పక్షికముగ ప్రజాలోచనజేసి పై యిరువురు ప్రముఖులు శ్రీ సుందరయ్య, శ్రీ వావిలాలలు పోటీ లేకుండ ఏకగ్రీవముగా విధానసభకు ఎన్నికగుటకు వీలుగా తమ తమ అభ్యర్థులను ఉపసంహరింపగలందులకు ప్రార్థించుచున్నాను.

కంభంపాటి వీరభద్రరావు, ఆగిరిపల్లి, (కృష్ణా).

లేఖలు

యువకులలో సంఘం నిర్మిస్తున్న విశ్వాసపరత, నిజాయితీ, క్రమశిక్షణ, అనుశాసనము ఈ గోష్ఠిలో పాల్గొన్న వారికి తెలియదా? దానికి వారు తారు పూయాలని పన్నాగం పన్నుతున్నారు. గత 55 సంవత్సరాలుగా సంఘం జాతీయ సమైక్యతకు, సంఘటనకు నిరంతర కృషి చేస్తోంది. వ్యక్తులలో శారీరక, మానసిక అనుశాసనాల ద్వారా దేశాభిమానాన్ని పెంపొందిస్తోంది. గాంధి హత్య సందర్భంలోను, ఈమధ్య అత్యవసర పరిస్థితిలోను సంఘాన్ని నిషేధించుట జరిగింది. కాని ఈ రెండు సందర్భాలలోను సంఘంపై మోపిన నిందలు నిరాధారాలని ప్రజావాహిని తెల్పుకొంది. ప్రజలు స్వతహాగా ఆలోచించే శక్తిని కల్గియున్నారని పన్నాగాలు పన్నే అజ్ఞానపు నాయకులు గమనించాలి. దేశభక్తిని, అనుశాసనాన్ని పెంపొందించే సంఘ సాంస్కృతిక శిక్షణ భారతీయులందరికి అవసరం. దానిని కమ్యూనల్ అనటం అజ్ఞానానికి చిహ్నం.

పక్కలంక వెంకటేశ్వర్లు శ్రీ వివేకానంద విద్యానికేతన్, మామిళ్ళగూడెం (ఖమ్మం).

ఇది యుక్తమా...?

అర్యా, ఆంధ్ర వేదీ లేఖల శీర్షికలో అమలాపురం నుండి టి. జోసెఫ్ గారు వ్రాసిన ఇందిరకు ద్రోహం అనేడి లేఖ చదివాక సామాన్యునికి కూడా ఈ క్రింది అభిప్రాయం స్ఫురిస్తుంది.

శ్రీమతి గాంధి పరువతో బ్రహ్మానందరెడ్డి, వెంగళరావు కాంగ్రెసు అధ్యక్షులుగా, ముఖ్యమంత్రులుగా ఉన్నారు. అయితే వారి పదవులు ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా ఆమె ఇచ్చినట్లు శ్రీమతి గాంధి వినియోగించారా? అనేను పార్టీలో ఏకాకిని చేశారా? ఏ విధంగా చేశారు? పార్టీలో ఆమెమాటకు ప్రాధాన్యత యిచ్చాము, మనలో అంతఃకలహాలు వద్దు అన్నారు. ఆమె కూడా పార్టీ సమైక్యతకే కృషి చున్నానంటూ తన సొంతంగా వేరే కాంగ్రెసు ఏర్పరచి తమే అసలైన కాంగ్రెసు అధినాయకురాలంటూ ఆ పార్టీకి నాయకురాలైనారు. ప్రజా [illegible] పరమద్వేషములా మన్న [illegible]

శ్రీమతి గాంధి ముఖ్యమైన రాష్ట్రాలలో శాసనసభా ఎన్నికలు జరిగేముందు పార్టీని చీల్చుటయుక్తమా? ఇందుమూలాన ఆమెకు పదవియే పరమావధిగా వ్యక్తమవుతుంది.

ఇంతవరకూ సుపుత్రుడు చేసిన [illegible] ఆమె నామమాత్రం కూడా [illegible] ప్రజలకు క్షమాపణ చెప్పుకున్నారా? దేశ క్షేమాన్ని కోరే నాయకురాలు ఈ విధముగా నుండుట యుక్తమా?

ఆర్. వి. కోటేశ్వరరావు, తెలుగు పండిట్, విద్యాధరపురం, విజయవాడ.1.

మా ఊరి సమస్య

ఈ క్రింది మావూరి సమస్యలు పంపిన వారందరికీ ఒకనెలరోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. నికార్యాన్నిబట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. సమస్యలు పోస్టుకార్డు పైనమాత్రమే వ్రాసిపంపవలెను. ఇతరత్రా రాసినవి పరిశీలించబడవు.

కాటిపత్రిలో...

—చేనేత కార్మికులు ఎందరో ఉన్నారు. ఇక్కడ ఒక చేనేత సహకార సంఘం అవసరం.

ఇందాన రెడ్డెమ్మ, తాటిపత్రి, పెనాపురం రాయాడా, (అనం.గో) 533445.

బొమ్మకల్లు కొరత

జనాభా 1200 వరకు ఉంటుంది. ఇక్కడి బడి భవనం కూలిపోయింది. పిల్లలు అద్దె భవనంలోనే చదువుతున్నారు.

కె. భద్రగిరిరావు, బొమ్మకల్లు, [illegible], (నల్గొండ)

ఎగువపల్లి సమస్య

మాకు మంచినీటికి బోరింగ్ లేదు. [illegible] నాలుగు ఫర్లాంగుల దూరం నీటికోసం పోవాల్సి వస్తోంది. రోడ్డు, బస్సు సౌకర్యాలు లేవు.

వై. సార్వభౌమ, ఎగువపల్లి, [illegible], (అనంతపురం) 515414.

ఆదివారంనాటి మద్రాసు రేసుల ఫలితాలు

మద్రాసు ఫిబ్రవరి 5 వేడిక్కడ జరిగిన రేసుల ఫలితాలు యివి —

మొదటిరేసు — [illegible] విన్— రు. 12 ఫోర్‌కాస్ట్ రు. 5.

రెండవ రేసు — [illegible] విన్— రు. 90 ప్లేస్ రు. 22 [illegible] ప్లేస్ రు. 16 ఫోర్‌కాస్ట్ రు. 127.

మూడవరేసు :— [illegible]— విన్ రు. 18 ప్లేస్ రు. 12 [illegible] ప్లేస్ రు. 14 [illegible] —ప్లేస్ రు. 83 ఫోర్‌కాస్ట్ రు 20

[illegible] — [illegible] విన్ రు. 20 ప్లేస్ రు. 13 [illegible] [illegible]— ప్లేస్ రు. 12 ఫోర్‌కాస్ట్ రు. 21.

ఐదవరేసు — [illegible]— విన్ రు. 20 ప్లేస్ రు. 12 [illegible]— ప్లేస్ రు. 12 [illegible] — ప్లేస్ రు. 14 ఫోర్‌కాస్ట్ రు. 22.

ఆరవరేసు — [illegible] — విన్ రు. 42 ప్లేస్ రు. 16 [illegible] — ప్లేస్ రు. 28 [illegible]— ప్లేస్ రు. 18, ఫోర్‌కాస్ట్ రు. 303.

మొదటిడబుల్ — రు. 129 (52 టిక్కెట్లు).

రెండవ డబుల్ — రు. 18 (268 టిక్కెట్లు).

మొదటి ట్రెబుల్ —రు. 185 (380 టిక్కెట్లు).

రెండవ ట్రెబుల్ — రు. 73 (1053 టిక్కెట్లు).

మొదటి తనాలా — రు. 934 (36 టిక్కెట్లు).

రెండవ తనాలా — రు. 117 (263 టిక్కెట్లు).

జాక్‌పాట్ — రు. 3416 (58 టిక్కెట్లు).

పరిశోధన గ్రంథాలయాలుగా ప్రాంతీయ గ్రంథాలయాలమార్పు: ఉన్నతస్థాయి సంఘం సిఫారసు

(స్వకీయ: విలేకరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 : రాష్ట్రంలోని గ్రంథాలయాలు, పనిచేస్తున్న తీరును పరిశీలించడానికి న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షతన ఏర్పాటయిన్న ఉన్నత స్థాయి కార్యాన్న సంఘం ప్రాంతీయ గ్రంథాలయాలను ఆయా ప్రాంతాలలో లభించిన పరిశోధన, సాంకేతిక గ్రంథాలయాలుగా పరిగణించాలనిసిఫారసు చేసింది.

విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, వరంగల్లు, నిజామాబాద్‌లలో ప్రస్తుతం యీ ప్రాంతీయ గ్రంథాలయాలు ఉన్నాయి. ప్రాంతీయ గ్రంథాలయంగా మార్చడం చేసే సంకల్పంతో రాజమండ్రి గౌతమి గ్రంథాలయాన్ని ప్రభుత్వం తీసుకున్నది. గ్రంథాలయ సెస్సును వసూలు చేసే రాష్ట్ర గ్రంథాలయ నిధికి జమకట్టాలని కూడా సూచించారు.

గ్రంథాలయాన్ని సమన్వయంగా పని చేయాలని, విశ్వవిద్యాలయం, కళాశాల గ్రంథాలయాలు కూడా సామాన్యుల ప్రజానీకానికి ఉపయోగపడాలన్నారు. ఒక గ్రంథాలయం మరొక గ్రంథాలయానికి పుస్తకాలు అప్పుగా యిచ్చే ఏర్పాటు కూడా ఉండాలని సూచించారు.

135 సిఫారసులు గల నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని గ్రంథాలయాల డైరెక్టర్ శ్రీ ఎ. సత్యనారాయణ చెప్పారు.

విశాఖపట్నం గ్రంథాలయం ప్రాంతీయ విశాఖపట్నం జిల్లాలకు, రాజమండ్రి గ్రంథాలయం తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు వినియోగించబడుతున్నాయి.

విశాఖపట్నం — విజయవాడలలో వచ్చే సంవత్సరం సంచార గ్రంథాలయాలు ప్రవేశపెడతారని ఒక్కొక్కటి రు. 1.75లక్షలు ఖర్చు చేస్తుందని గ్రంథాలయ శాఖ మంత్రి డా. సి. హెచ్. దేవానందరావు చెప్పారు.

అరకువద్ద రు 2.80 లక్షల వ్యయంతో 12 గదులు గల అతిథి గృహం, లాసన్ బే వద్ద రు 1.40 లక్షల వ్యయంతో భవనం వచ్చే సంవత్సరం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

మద్రాస్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 6 :

	రు. పై
వేరుసెనగ నూనె 80కి.	రు. 265—00
విరుసెనగనూనె రెడీ క్వీం.	700—00
అమ్మంపన్నులో సహా వేరుసెనగ	
మహానెల్లూరురకం కిలో	8—00
పసనూనె 16.5కి డబ్బా	
అమ్మకం పన్నుతో సహా	152—00
కొబ్బరినూనె 16·6కి డబ్బా	
ఆముదం క్వీం మద్రాసు	
గోదావరి వక్క	580—00
ఆముదం 10.5కి డబ్బాలో	96—00
ఆగ్‌మార్క్	—208
చిల్లరధర డబ్బా	13—50
నువ్వులనూనె	152 -154
చిల్లరధర	9—75
వేరుసెనగపప్పు 20కి బస్తా	92—00
పంచదార	310—315
బార్ సిల్వర్	1280—00
రెడీ	12—90
లోకల్ సిల్వర్	1275—00
బంగారం	708—00
22 క్యారట్ బంగారం	66—25

వెండి, బంగారం ధరలు

బొంబాయి మార్కెట్టు	
వెండి ధర	1243 00
బంగారం ధర	682—00
కలకత్తా మార్కెట్టు	
వెండి ధర	1240—00

50 వేల గ్రామాలకు సంచార తపాలాకార్యాలయ సౌకర్యం

— శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ

కన్యాకుమారి, ఫిబ్రవరి 6: 50 వేలకు పైగా గ్రామాలకు గత పదినెలలలో సంచార తపాలా కార్యాలయసౌకర్యాలు సమకూర్చడం జరిగిందని, పత్రికావిలేఖరులకు కేంద్రకమ్యూనికేషనుల మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ చెప్పారు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మరొకవెయ్యిపైగా తపాలా కార్యాలయాలు ప్రారంభించవలసినట్లు పార్లమెంటరీ సంప్రదింపుల సంఘంవారికి చెప్పారు. వీటిలో 1500 కార్యాలయాలను గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించారు.

దేశంలో గల లక్షా 22 వేల తపాలా కార్యాలయాలలోను 109000 గ్రామీణ ప్రాంతాలలోవేయున్నాయి. రోజువారి ఉత్తరాల బట్వాడా 97.3 శాతం గ్రామాలకు ఉంది. 1977—78లో మరిన్ని గ్రామాలకు యీ సౌకర్యం విస్తరింపచేయుదలచారు.

1978-79లో ప్రారంభించ దలచిన కొత్త తపాలా కార్యాలయాలలో 15 శాతం గిరిజన ప్రాంతాలలోను, మరి పదిహేనుశాతం కొండ ప్రాంతాలలోను, 35 శాతం వెనుకబడిన ప్రాంతాలలోను ప్రారంభిస్తారని మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో సేవింగ్స్ బ్యాంకు ఖాతాలు గలవారికి గుర్తింపుకార్డులు ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తున్నారు.

సాధ్యమైనంత త్వరలో సిరిక్షణ జాబితాలో గలవారందరికి టెలిఫోను సౌకర్యం సమకూరుస్తామన్నారు.

తంతితపాల శాఖలో 80 శాతం ఖర్చు సిబ్బంది కొరకే జరుగుతుంది. 1975—76లో వేతనాలక్రింద యిచ్చింది 321కోట్ల రూపాయలుకాగా 1973—74లోయిచ్చింది రు 203 కోట్లు మాత్రమే.

కమ్యూనికేషనుల సహాయ మంత్రి శ్రీ నరహరిప్రసాద్ సుఖదేవ్‌సాయి, ప్రభృతులు సమావేశానికి హాజరయారు.

శాసనసభ ఎన్నికలకు పోలింగ్ సిబ్బంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో 182000 మంది సిబ్బంది 37 వేల పోలింగ్ కేంద్రాలలో పనిచేస్తారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శ్రీ దిలీప్‌ఖాన్ [illegible] ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఎన్నికల ఏర్పాటుల గురించి శ్రీ దిలీప్‌ఖాన్ అధికారుల ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్, వరంగల్లు, నిజామాబాద్, కర్నూలు, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలలో యీ సమావేశాలు జరుగుతాయి.

శాంతిభద్రతలు, బందోబస్తు, రవాణా ఏర్పాటుల గురించి యీ సమావేశాలలో నిర్ణయాలు తీసుకొంటారు.

గత లోక్‌సభ ఎన్నికలలో 31 వేల పోలింగ్ కేంద్రాలలో 157 వేల ఎన్నికల సిబ్బంది పనిచేశారు.

జబల్పూరు, ఫిబ్రవరి 6 : ప్రపంచంలో [illegible] పేపర్ [illegible] కేంద్రం [illegible] మంత్రి శ్రీ [illegible] అన్నారు. పెన్సు ఫర్మిల్—సూపర్ ఫర్మిల్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించినది.

అయోధ్యా కాండ

ఏటుకూరి పద్మనాభస్వామి

94 వ సర్గ

కుష్ఠ స్థగన పున్నాగ
ఫలాన్ [illegible] [illegible]
కామినాం [illegible]
కుశేశయ [illegible] 24

పైన కలువలు, తెల్ల [illegible], పున్నాగలు, [illegible] [illegible] క్రింద శాఖల [illegible] [illegible]— [illegible] కాముకుల జంటల విలాసాలు.

[illegible]
[illegible]
[illegible]
ఫలాని వివిధాని చ 25

సీతా! కాముకులు స్వేచ్ఛగా అనుభవించి విడిచిన తామర పూలదండలూ, విసిరి ఫలాలు చూడు. (లేదు జాడిన వాడిన తామర పూదండలు, తిని, పగం తిని విడిచిపెట్టిన పళ్ళు).

[illegible]
[illegible]
[illegible]
బహుమూల ఫలోదకః 26

ఈచిత్రకూటము కుబేర నగరమును, ఇంద్రపురమును, ఉత్తరకురు భూములను [illegible] అతి [illegible] [illegible] పై నా [illegible] [illegible] ప్రత్యేకత.

[illegible]
[illegible]
[illegible]
[illegible] 27

సీతా! నీతో, లక్ష్మణునితో ఉత్తమ నియమ పద్ధతి ననుసరించి అరణ్య వాసం పూర్తి చేసిన తరువాత కుల ధర్మమును ననుసరించి రాజ్యపాలన చేపట్టి సుఖ జీవనం గడపగలనని నా అభిప్రాయం.

(సశేషం)

రాష్ట్రంలో కాంగ్రెసు విజయం తథ్యం: ముఖ్యమంత్రి విశ్వాసం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 : రానున్న శాసనసభ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీ విజయం తథ్యమని, మంత్రివర్గం ఏర్పాటు చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఉద్ఘాటించారు.

వివిధ రంగాలలో గత నాలుగు సంవత్సరాల లోను గణనీయమైన ప్రగతి సాగింది. వార్షిక ప్రణాళిక సాలుకు 93 కోట్ల నుండి 450 కోట్లవేరకు పెరిగింది అని అన్నారు.

కృష్ణా జలాల రాయలసీమకు వస్తాయి చేస్తుంది. గోదావరిపై పోలవరం వద్ద బరాజ కడుతుంది. పెద్ద పరిశ్రమల నెల కొల్పుతుంది అని ఆయన అన్నారు.

జనతా కలగూరగంప అని, టిక్కెట్ల కోసం కీచులాడుతున్నారని విమర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు యిక్కడకు వచ్చినపుడు మంత్రి శ్రీ కె. అప్పలదొర, శ్రీ ఎస్.ఆర్.ఎ.ఎస్. అప్పలనాయుడు ఎం.పి., జిల్లా శాసనసభ్యులు, శ్రీ జి. వి. రమణ, శ్రీ లచ్చపాత్రుడు ఎం.ఎల్.సి. ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఫిబ్రవరి 1 నుండి 3 వ తేదీదాకా ఉస్మానియా యూనివర్శిటీలో భాషాశాస్త్ర విభాగంవారు ప్రచార సాధనాలలో తెలుగు భాష ఆధునీకరణ అన్న విషయంమీద నడిపిన సదస్సులో ప్రొఫెసర్ భద్రిరాజు కృష్ణమూర్తిగారు మాట్లాడుతున్న దృశ్యం. ఆయన ప్రక్కవారు ప్రొఫెసర్ కాస్మిచ్, శ్రీ ఎం. వి. రాజగోపాల్ (జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ వైస్‌చాన్సలర్)లు.

విదేశాలతో భారత సంబంధాల మెరుగుదల: ప్రధాని మొరార్జీ వివరణ

నౌగాంగ్, ఫిబ్రవరి 6 : కేంద్రంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విదేశాలతో భారత సంబంధాలు మెరుగు పడినవని ప్రధానమంత్రి నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

ఇరుగు పొరుగు దేశాలతో మైత్రి సంబంధాలు కూడా బాగా మెరుగు పడిన వని ఆయన అన్నారు.

ఇక్కడ పెద్ద బహిరంగ సభలో శ్రీ మొరార్జీ మాట్లాడుతూ— గత 10 మాసాలలోను పలువురు విదేశీ అగ్ర నాయకులు భారత్ సందర్శించారని— భారతతో మైత్రి సంబంధాలు పరిరక్షించుకోవాలన్న ఆకాంక్ష వారు వ్యక్తం చేశారని, ఈ సంబంధాలను పటిష్ఠం చేసుకోడానికి భారత్ కృషి చేస్తుందని చెప్పారు.

దేశంలో శాంతియుత పరిస్థితులు నెలకొని వుండడం వల్ల, జనసామాన్యం సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాల ...

ప్రజలను కోరారు. వివిధ కార్యక్రమాల అమలులో అక్కడక్కడా పొరపాట్లు జరగవచ్చునని వాటిని సకాలంలో సరిదిద్దేందుకు వీలుగా, అధికారుల దృష్టికి ప్రజలుతీసుకు రావాలని ఆయన అన్నారు.

ప్రజల సహకారంలో జనతా పార్టీ వారి అభీష్టాన్ని అనుగుణమైన రీతిలో కార్యక్రమాలను అమలు జరగగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

దేశ ఆర్థిక పరిస్థితిని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, లోటుదారీ ద్రవ్య విధానం శ్రీమతి గాంధి పాలనలో ద్రవ్యోల్బణాన్ని సృష్టించినదని, కనుక దీనికి ప్రభుత్వం తావునివ్వబోదని అన్నారు.

కాంగ్రెస్ పాలన కాలంలో జరిగినవిధంగా ప్రజలకు శుష్క వాగ్దానాలు చేయడం తనకు ఇష్టం లేదని నెరవేర్చ దగిన సహేతుకమైన వాగ్దానాలను చేయడం లోనే జనతా పార్టీకి విశ్వాసం కలదని ఆయన అన్నారు.

లేబర్ పార్టీ ఏర్పాటు: వి. వి. గిరి సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: భారతలో లేబర్ పార్టీ ఏర్పాటు కావాలని శ్రీ వి.వి. గిరి ...

అందుచేత పార్టీ నాయకత్వాన్ని నేను చేపట్టే సమస్య ఉత్పన్నం కాదు. ...

... సాధన దీని ప్రధాన లక్ష్యం కాగలదని ఆయన అన్నారు.

ఏ రాజకీయ పక్షం లేక ట్రేడ్ యూనియన్‌నాయకుని మీరు సంప్రదించారా? అని ప్రశ్నించగా, ఇంకా లేదని ఇప్పుడు వారిని తాను సంప్రదించ వచ్చునని ఆయన అన్నారు. నా కాలం పరుగెడుతోంది.

... ఆయన అన్నారు. అంతే అటువంటి సహకారాన్ని దుర్వినియోగ పరచే యత్నాలను సహించదని— సమర్థమైన ప్రతిపక్షంగా జాతీయ ప్రత్యామ్నాయ పార్టీగా జాతీయ రంగంలో ఆవిర్భవించగలదని ఆయన అన్నారు.

తాను జీవించి వున్నంత కాలం లేబర్ పార్టీ కార్యక్రమాలలో పాల్గొని, సలహాదారునిగా తాను దానికి సన్నిహిత సంబంధాలు కలిగి వుంటానని ఆయన అన్నారు. మే దినోత్సవం నాడు లేబర్ పార్టీ ఏర్పాటు కావాలన్నది తన ఆకాంక్ష అని ఆయన అన్నారు.

... ప్రజలకు తన పై విశ్వాసం పోయినట్లు తెలుసుకున్న క్షణంలో తాను పదవిని త్యజించి వెళ్ల గలనని శ్రీ దేశాయ్ అన్నారు. సకాలంలో సరిదిద్దుకో గలిగేందుకు వీలుగా జనతా పార్టీ చేసే తప్పులను ఎత్తి చూపవలసిందిగా ఆయన ...

నేపాల్ నాయకులతో చర్చలు: చైనా ఉప ప్రధాని సంతృప్తి

ఖాట్మండూ, ఫిబ్రవరి 6 : కడచిన మూడురోజులుగా తాను యిక్కడ జరిపిన చర్చలవల్ల సంతృప్తికరమైన ఫలితాలు కలిగాయని చైనా ఉపప్రధాని శ్రీ తెంగ్ సియావొ—పింగ్ నిన్నరాత్రి యిక్కడ పేర్కొన్నారు.

నేపాల్ ప్రధాని శ్రీ కీర్తినిధి బిస్తా గౌరవార్థం యిచ్చిన విందులో ప్రసంగిస్తూ ఉభయ దేశాల మధ్య పరస్పరం గల రాజకీయ మద్దతు, ఆర్థిక, సాంస్కృతిక సహకారం నాటినాటికి ఇనుమడించగలవని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ బిస్తా తన చర్చలు చిత్తశుద్ధి, మైత్రీభావంతో కూడిన వాతావరణంలో జరిగాయని, దాజ వీరేంద్ర హృదయపూర్వకంగా స్నేహపూర్వకంగా తనతో సంభాషించారని, ఆయన వివరించారు.

చైనా ప్రజల పట్ల, నేపాల్ ప్రజలకు గల ప్రగాఢస్నేహభావం తనను కదిలించివేసిందని ఆయన అన్నారు.

శ్రీ బిస్తా మాట్లాడుతూ, నేపాల్‌కు శ్రీ తెంగ్ ఆగమనం నేపాల్—చైనా సంబంధాలలో ముఖ్యమైన మైలురాయి అని, ఉభయ దేశాలమధ్య గల సంబంధాల పటిష్ఠీకరణకు అది గణనీయంగా తోడ్పడింది అని పేర్కొన్నారు.

చైనా—నేపాల్ మధ్యగల స్నేహం కాల పరీక్షకు నిలిచిందని ఆయన అన్నారు. సౌహార్దం, అవగాహన, సహకారం ఉభయ దేశాలమధ్య గల సంబంధాల ప్రధాన లక్షణాలని ఆయన వివరించారు.

... జరిపిన చర్చలకు ప్రజలకు ఆయన కృతజ్ఞత తెలియజేశారు.

ఫలవంతమైన చర్చలు: విదేశాంగమంత్రి ప్రకటన

చైనా ఉపప్రధాని శ్రీ తెంగ్‌తో నిన్న ఉదయం ఫలవంతమైన చర్చలు జరిపామని, నేపాల్ విదేశాంగమంత్రి శ్రీ కృష్ణరాజ ఆర్యాల్ నిన్న యిక్కడ చెప్పారు.

... శ్రీ తెంగ్‌ను కలుసుకుని సుమారు అర్ధగంటసేపు చర్చలు జరిపారు.

ద్వైపాక్షిక విషయాలతోపాటు, అంతర్జాతీయ, ప్రాంతీయ ప్రాముఖ్యం గల అంశాలను గురించి కూడా పర్యాలోచన జరిగింది.

నేపాల్, చైనా మధ్య వాణిజ్యం పెంపొందించేందుకు గల అవకాశాలను గురించి కూడా చర్చ వచ్చింది.

మొరార్జీతో సమావేశానికి జపాన్ ప్రధాని అభిలాష

టోక్యో, ఫిబ్రవరి 6: తాను భారత ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌ని జపాన్‌లో కలుసుకోవాలని జపాన్ ప్రధాని తకెవొ ఫుకుడా అభిలాషపడుతున్నారు.

భారత లోక్‌సభ సభాపతి శ్రీ కె. ఎస్. హెగ్డే జపాన్ ప్రభుత్వనాయకులను కలుసుకుని సంభాషణలు జరిపినప్పుడు వారు పై విధంగా చెప్పారు.

భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం గత నెల 30 వ తేదీన టోక్యో వచ్చింది. వారు నేడు దక్షిణ కొరియాకు వెడుతున్నారు.

భారత ప్రతినిధివర్గ సభ్యులు జపాన్‌లో వుండగా జపాన్ విదేశాంగమంత్రి సునావొ సొనోడా, ప్రభృతులను కలుసుకున్నారు.

నిరాయుధీకరణ కృషిలో భారత్ పాత్ర: బేకర్ వివరణ

పాట్నా, ఫిబ్రవరి 6 : నిరాయుధీకరణ అనివార్యమైనది, అది సాధించాలంటే, అన్ని స్థాయిల ప్రయత్నాలు జరగాలని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత లార్డ్ నోయల్ బేకర్ నిన్న అన్నారు.

ఇక్కడ ఎ. ఎన్. సిన్హా సంస్థలో ...

... ద్వారా, ఇటువంటి కార్యకలాపాలను విసర్జింప జేయడంలో ప్రముఖపాత్ర వహించగలదని ఆయన అన్నారు.

ఆయుధ పోటీ అదుపుతప్పి వున్నదని, వివిధ దేశాల ప్రభుత్వాలు సామూహిక మారణాయుధాలు వివిధరకాల ఆయుధాల తయారీకి రోజుకు 100 కోట్ల డాలర్ల ఖర్చు పెడుతున్నాయని ...

అధికార వికేంద్రీకరణకు అఖిలపక్ష సమావేశం: శ్రీ కామత్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: కేంద్రంస్థాయి నుంచి పంచాయతీ స్థాయి వరకూ, వివిధ నాలనా విధానాల సంబంధమైన అధికారాన్ని ఆర్థిక సంబంధమైన అధికారాన్ని వికేంద్రీకరించడానికి గాను, తగు మార్గాలను పద్ధతులను రూపొందించుటకై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని, ప్రముఖ పార్లమెంటేరియన్ శ్రీ హెచ్. వి. కామత్ నిన్న ఇక్కడ సూచన చేశారు.

ఈ విషయమై తీవ్రంగాను క్షుణ్ణంగాను ఆలోచించాలి— ఇది అవశ్యకమని విలేఖర్లతో మాట్లాడుతూ శ్రీ కామత్ చెప్పారు.

రెండు సంవత్సరాల పాటు శ్రీమతిగాంధి అధికారాన్ని విపరీతంగా కేంద్రీకరించుకొని అట్టి పెట్టుకోడం జరిగిన పద్ధతి అంతా ...

టానికి యిది చివరి అవకాశం అని విషయం జనతాలోని అంతర్విభాగ పక్షాలవారు కూడా గ్రహించాలని— జనతా పార్టీ విఫలం అయితే ప్రజాస్వామ్యం విఫలం అయినట్లేనని శ్రీ కామత్ పేర్కొన్నారు.

సమన్వయ కృషి జరుపవలసిన ఆవశ్య...

... ఆదర్శాన్ని పాటించాలనీ ఆయన కోరారు. ... చేశారు.

... ప్రజాస్వామ్యం తెలిసి వున్న ప్రజలు యిదేమీ అంత తేలికైన పని కాదు అని తేలికగా గ్రహిస్తారనీ శ్రీ కామత్ పేర్కొన్నారు. ఇది అమాంతం జరిగే పని కాదని గ్రహించటం తేలిక అని అన్నారు.

భారతలో ప్రజాస్వామ్యం మనగల...

వియత్నాంలో భారత మంత్రికి విశేష గౌరవం

హానోయ్, ఫిబ్రవరి 6 : వియత్నాంలోని రెండు ప్రధాన వార్తా పత్రికలు భారత విదేశాంగ శాఖా సహాయ మంత్రి శ్రీ సమరేంద్ర కుందు పర్యటన వార్తలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చాయి.

వియత్నాం ప్రధాని ఫామ్‌వాన్‌డాంగ్‌తో శ్రీ కుందు చర్చలు జరుపుతున్నప్పటి ఫోటోలను ఈ పత్రికలు మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించాయి.

సోషలిస్టు దేశాల నాయకులు వచ్చినప్పుడు మాత్రమే ఈ పత్రికలు వార్తలను ప్రముఖంగా వేయడం, ఫోటోలను వేయడం సంప్రదాయంగా వున్నది. కాని భారత దేశం పట్ల వున్న విశేష గౌరవం దృష్ట్యా శ్రీ కుందు పర్యటనకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాయి.

సోషలిస్టు కూటమిలో లేని దేశ నాయకుని ఫోటోలను వియత్నామ్ పత్రికలు ప్రచురించడం ఇదే ప్రథమం.

ఈ ఫోటోలను వియత్నామ్ అధికార, పార్టీ పత్రిక నాన్‌దాన్, సైనికదళాల పత్రిక క్వాన్‌డాయ్‌లు ప్రచురించాయి.

విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు సాధారణంగా ప్రచురించే ... విషయాన్ని వియత్నామ్ ప్రతిపాదించింది. ఉభయ దేశాల సైనికదళాలు సరిహద్దులో పరస్పరం అయిదు కిలోమీటర్ల దూరానికి ఉపసంహరించుకోవాలని కూడా కోరింది.

పరస్పరం గౌరవం ప్రాతిపదికగా ... సమస్య పరిష్కరించుకోడానికి వెంటనే చర్చలు ప్రారంభించాలని వియత్నామ్ సూచించింది.

మొన్న సరిహద్దులలో జరిగిన సంఘర్షణలో ఎనిమిది వియత్నామ్ టాంకులను ధ్వంసం చేశామని, పెక్కుమంది వియత్నామీ సైనికులను కాల్చివేశామని కంబోడియా రేడియో ప్రకటించింది.

కంబోడియా సరిహద్దులో మళ్ళీ సంఘర్షణలు

హాంకాంగ్ : కంబోడియాతో ...

గుడివాడలో నాటక ప్రదర్శన సందర్భంగా అల్లరి

గుడివాడ, ఫిబ్రవరి 6: మొన్నరాత్రి సినీ నటుడు శ్రీ నాగభూషణం పార్టీవారిచే ప్రదర్శించ వలసిన రక్త కన్నీరు నాటకం ప్రారంభమైన కొంది సేపటికి అర్ధాంతరంగా ఆగిపోయింది. ...

పూర్ణకుంభంలో భారత రక్షణశాఖ ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను గత ఆదివారం ... చక్రవర్తి, మహమ్మద్ రజావహ్లవీ అడ్మిరల్ ... సందర్శించారు.

నిర్బంధ స్టెరిలైజేషన్‌లపై సంఘం నివేదిక : కేంద్ర మంత్రికి అందచేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: అత్యవసర పరిస్థితిలో ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు తీరును గురించి ...

నవశకానికి నాంది పలికిన జనతాకు మద్దతు : నాయకుల విజ్ఞప్తి

పాలకొల్లు కార్యకర్తల దీక్ష

బందరు కార్యాలయం

తణుకు నియోజకవర్గం

సూర్యపేట నియోజకవర్గం

కైకలూరు

ఆంధ్రబాంకుచే 25 గ్రామాల్లో రు. 4 కోట్ల అభివృద్ధి పథకం

హైదరాబాదు, ఫిబ్రవరి 6: సమిష్టి అభివృద్ధి పథకం ద్వారా రు. 4.07 కోట్ల వ్యయంతో అభివృద్ధి సాధించడానికి ఆంధ్ర బాంకువారు మన రాష్ట్రంలో 23 గ్రామాలను, ఒరిస్సా రాష్ట్రంలో 2 గ్రామాలను 1977వ సంవత్సరంలో ఎన్నిక చేసింది.

ఈ పథకం ముఖ్యోద్దేశం ఈ గ్రామాలలోని సన్నకారు రైతులు, బలహీన వర్గాల ముఖ్యావసరాలను తీర్చడం. ఈ పథకం ద్వారా కోళ్ళ, పందుల, గొర్రెల, పాడిపశువుల పెంపకానికి గ్రామీణ చేనేత కార్మికులకు చిన్నతరహా వ్యాపారస్తులకు ఆర్థికసహాయం అందజేస్తారు. రైతులు పండించిన పంట ధాన్యాలను కాపాడడానికి కావల్సిన గోడవునుల ఏర్పాటు చేస్తారు.

ఈ గ్రామాలలో సాంకేతిక, ఆర్థికపర ... వెళ్లిన సర్వే జరిపిన అనంతరం గ్రామాభివృద్ధి అధికారి ఈ అభివృద్ధి పథకాలను అమలు జరుపుతారు. ఇటీవల ఆంధ్ర బాంకు చైర్మన్ శ్రీ ఒ. స్వామినాథరెడ్డి ఈ పథకం ద్వారా సాధించిన అభివృద్ధిని పరిశీలించారు. ఈ పథకం ద్వారా 1977వ సంవత్సరానికి రు. 60 లక్షలు పంపిణీ ...

ఆంధ్రలో పోటీల తీరు తెన్నులు

(1వ పేజీ తరువాయి)

బాలుని అపహరించిన ఇద్దరు మాజీ పోలీసు ఉద్యోగుల అరెస్టు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.